


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


బెంగళూరులో సంబరాలు లేవు..
నేరుగా ఇళ్లకే ఆర్సీబీ ఆటగాళ్లు!




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 147 | మంగళవారం 02 - 06 -2026 | పేజీలు : 12 | No: KNL/3-77(D)/2026-2028 | వెల-3


## అనకాపల్లి వర్ష బాధితులకు
# అనిత భరోసా

అకాల వర్షాలతో పాయకరావుపేట నియోజకవర్గంలో తీవ్ర నష్టం
ఎరకయ్య, శంకర్ అనే వ్యక్తుల మృతి
ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు అనిత భరోసా



ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన అనాకపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. కేవలం ఒక అధికారిక పర్యటనలా కాకుండా,

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు



పేచీ కేవలం అక్కడి నాయకులతోనే
ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
పవన్ కళ్యాణ్‌కు టీఆర్ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక

ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకుల తోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు.

## విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్
# క్యాంపస్ ఏర్పాటు

సంస్థ సీఈవో రాబిన్
ఖుదాను కోరిన లోకేశ్
ముంబైలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో లోకేష్ భేటీ



తుని నియోజకవర్గంలో పేదల సేవలో సభ
వైసీపీని ఏకిపారేసిన సీఎం చంద్రబాబు
సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు
నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తేనని ఆరోపణ
కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.65,887 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడి



# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం

# 'ఫోన్లతో ఆన్సర్ షీట్ల స్కానింగ్'..

సీబీఎస్ఈ టెండర్లలో అవినీతి జరిగిందన్న రాహుల్
ప్రైవేట్ సంస్థ కోసం టెండర్ రూల్స్ మార్చారని విమర్శ
మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసినట్లు వెల్లడి
పోర్టల్ హ్యాక్ చేసి లోపాలను బయటపెట్టిన ఎథికల్ హ్యాకర్
విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్



మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ బోర్డుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 12వ తరగతి డిజిటల్ మూల్యాంకన ప్రక్రియ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు.

# గనుల డిపోలో భారీ పేలుడు..
## మయన్మార్‌లో 55 మంది మృతి



## వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే:



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందన్న జనార్దన్ రెడ్డి
కూటమి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
వైసీపీ నేతలకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య



## చెట్టు నుంచి దింపిన తాజా కల్లు రుచి చూసిన చంద్రబాబు...

కాకినాడ జిల్లాలో కల్లుగీత కార్మికుడి ఇంటికి వెళ్లిన సీఎం చంద్రబాబు
పోలరపు సింహాచలం అనే కార్మికుడికి స్వయంగా పింఛను అందజేత
కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలని అధికారులకు ఆదేశం
గీత కార్మికుల కష్టాలు తెలుసుకుని తాటికల్లు రుచిచూసిన సీఎం

# పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ
పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు
ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం
నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న
కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ

# అనకాపల్లి వర్ష బాధితులకు అనిత భరోసా

బాధితులకు భరోసా ఇచ్చేలా సాగిన ఆమె పర్యటన స్థానికుల్లో కొండంత ధైర్యాన్ని నింపింది.మంత్రి అనిత మొదటగా సత్యవరం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గ్రామస్థులు ఆమెకు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లను పంపిణీ చేశారు. స్థానిక ప్రజలతో ముచ్చటిస్తూ వారి దైనందిన సమస్యలను, సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత శ్రీరాంపురం గ్రామానికి చేరుకుని, బొద్దపాటి వీరస్వామి కుటుంబాన్ని పరామర్శించి వారి యోగక్షేమాలను ఆరా తీశారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా అరట్లకోట గ్రామానికి చెందిన ఎరకయ్య, శంకర్ అనే ఇద్దరు వ్యక్తులు మరణించారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి అనిత వ్యక్తిగతంగా కలిసి, ఓదార్చారు. ఈ కష్టకాలంలో ప్రభుత్వం వారికి పూర్తిగా అండగా ఉంటుందని, తగిన సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు.

# ఆంధ్రా ప్రజలతో ఎప్పడూ పేచీ లేదు

వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు. టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# 'ఫోన్లతో ఆన్సర్ షీట్ల స్కానింగ్'..

ఓ ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలను తుంగలో తొక్కడం వల్లే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ధ్వజమెత్తారు.

**ఒక్క కంపెనీ కోసం?**ఈ వివాదంపై పరిశోధన చేసిన విద్యార్థి సార్థక్ సిద్ధాంత్ నివేదికను రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "మే 2025లో విడుదల చేసిన సీబీఎస్ఈ టెండర్ నిబంధనల ప్రకారం.. ఆన్సర్ షీట్లను ఆటోమేటిక్ రోబోటిక్ స్కానర్లతో కనీసం 300 డీపీఐ స్పష్టతతో స్కాన్ చేయాలి. కానీ ఆగస్టులో మళ్లీ విడుదల చేసిన టెండర్‌లో ఈ రూల్స్ అన్నింటినీ గుట్టుచప్పుడు కాకుండా తొలగించారు" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. 'కోఎఫ్ట్ ఎడ్యూటెక్' అనే ఒకే ఒక్క ప్రైవేట్ కంపెనీకి ఈ కాంట్రాక్ట్ కట్టబెట్టడానికే నిబంధనలను మార్చారని ఆరోపించారు.

**మొబైల్ ఫోన్లతో స్కాన్** టెండర్ మార్పుల వల్ల స్కాన్ల క్వాలిటీని 200 డీపీఐకి తగ్గించారని చివరికి సదరు సంస్థ ఆన్సర్ షీట్లను ప్రొఫెషనల్ స్కానర్లతో కాకుండా మొబైల్ ఫోన్లతో స్కాన్ చేసిందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఫలితంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో పేజీలు సరిగ్గా కనిపించకపోవడం, బ్లర్‌గా మారడం, కొన్ని పేజీలు పూర్తిగా మాయమవడం వంటి దారుణాలు జరిగాయన్నారు. ఇవన్నీ పొరపాట్లు కావని, ఒక వెండర్‌కు లాభం చేకూర్చడం కోసం చేసిన పక్కా ప్లాన్ అని, ఇది ముమ్మాటికీ పెద్ద మోసమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రధాని మౌనంపై విమర్శలు**దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసిన ఈ భారీ స్కామ్‌పై ప్రధానమంత్రి మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**ఎథికల్ హ్యాకర్ బయటపెట్టిన లోపాలు** మరోవైపు 19 ఏళ్ల ఎథికల్ హ్యాకర్ నిసర్గ అధికారి కూడా ఈ డిజిటల్ మూల్యాంకన పోర్టల్‌లోని భద్రతా లోపాలను స్క్రీన్ షాట్లతో సహా బయటపెట్టారు. ఇంటర్నెట్ ఉన్న ఎవరైనా విద్యార్థుల ఆన్సర్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అలాగే స్కాన్ చేసిన పేజీలపై మొబైల్ ఫోన్ల నీడలు, మడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సార్థక్ సిద్ధాంత్ కూడా ఆధారాలను బయటపెట్టారు. ప్రొఫెషనల్ స్కానర్లు వాడితే ఇలాంటి నీడలు రావడం అసాధ్యమని బోర్డును ప్రశ్నించారు.

# గనుల డిపోలో భారీ పేలుడు..

### చైనా సరిహద్దు సమీపంలోని తిరుగుబాటుదారుల ప్రాంతంలో ఘటన

### మృతుల్లో 25 మంది మహిళలు, ఆరుగురు చిన్నారులు

### వాయుసేన దాడి అని పొరబడిన స్థానిక ప్రజలు

### రసాయనాల అస్థిరత వల్లే ప్రమాదమని తిరుగుబాటు గ్రూపు వెల్లడి

అంతర్యుద్ధంతో అట్టుడుకుతున్న మయన్మార్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న షాన్ రాష్ట్రంలో ఆదివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. గనుల తవ్వకాల కోసం నిల్వ ఉంచిన పేలుడు పదార్థాల డిపో ఒక్కసారిగా పేలిపోవడంతో 55 మంది ప్రాణాలు కోల్పోగా, 74 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.చైనా సరిహద్దుకు కేవలం 3 కిలోమీటర్ల దూరంలోని నమ్‌ఖామ్ టౌన్‌షిప్ పరిధిలోని కౌంగ్ టాట్ గ్రామంలో ఈ విషాదం జరిగింది. మృతుల్లో 30 మంది పురుషులు, 25 మంది మహిళలు ఉన్నట్లు స్థానిక మీడియా సంస్థలు, బీబీసీ కథనాలు వెల్లడించాయి. పేలుడు ధాటికి సమీపంలోని సుమారు 100 ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) నివేదించింది.మయన్మార్‌లో సైనిక ప్రభుత్వానికి, తిరుగుబాటు గ్రూపులకు మధ్య పోరాటం జరుగుతున్న నేపథ్యంలో తొలుత ఈ పేలుడును ప్రభుత్వ సైన్యం జరిపిన వైమానిక దాడిగా స్థానికులు భావించారు. ఆకాశంలో దట్టమైన నల్లటి పొగలు కమ్ముకోవడంతో ప్రాణభయంతో పరుగులు తీశారు. అయితే, ఇది ప్రమాదవశాత్తూ జరిగిందని తర్వాత స్పష్టత వచ్చింది.ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న తాంగ్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ (టీఎన్ఎల్ఏ) ఈ ఘటనపై స్పందించింది. గనులు, క్వారీల కోసం తమ ఆర్థిక విభాగం నిల్వ ఉంచిన 'జెలిగ్నైట్' వంటి పేలుడు పదార్థాలు అస్థిరత కారణంగా పేలిపోయాయని ఓ ప్రకటనలో తెలిపింది. బాధితులకు సహాయం అందిస్తామని, ఘటనపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం స్థానిక స్వచ్ఛంద సంస్థలు సహాయక చర్యలు చేపట్టాయి.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా పట్టివేత

తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సీఐడీ చీఫ్ చారు సిన్హా ఆధ్వర్యంలో కీలక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భారీ నెట్‌వర్క్ కార్యకలపాలను బట్టబయలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ మాఫియాపై చేపట్టిన ఈ చర్యల్లో మొత్తం 11 మంది నిర్వాహకులను అధికారులు అరెస్టు చేశారు. వీరిలో తెలంగాణకు చెందినవారితో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు కూడా ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని సీఐడీ చీఫ్ చారుసిన్హా వ్యాఖ్యానించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులను సీఐడీకి బదిలీ అయిన కేసులను విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కేసు పూర్తి వివరాలను చారుసిన్హా మీడియాకు వెల్లడించారు. కరీంనగర్‌లో నమోదైన డాఫా బెట్ కేసును ఛేదించామని తెలిపారు. 46 మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్‌ను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. ఈ కేసులో ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ఆర్గనైజర్లు రోజుకు రూ.8 నుంచి రూ.10 లక్షలు సంపాదిస్తున్నారని అన్నారు. 40 మంది అధికారులు ఈ కేసును విచారణ చేశారని వెల్లడించారు.

# పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి.వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని, కూటమి కార్యకర్తలు వైసీపీ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా ముదిగేడులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహంపై దాడి చేసింది వైసీపీ కార్యకర్త జంబులయ్యేనని మంత్రి స్పష్టం చేశారు. తాము వైసీపీ మద్దతుదారులమంటూ అతని భార్య వీడియో విడుదల చేసిందని, స్థానిక వైసీపీ కార్పొరేటర్ శేషయ్యే తమకు ఉద్యోగం ఇప్పించారని ఆమె స్వయంగా అంగీకరించిందని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ కుట్రలో తెలుగుదేశం పార్టీని ఇరికించేందుకు వైసీపీ ప్రయత్నించిందని ఆయన మండిపడ్డారు. 1995లో చంద్రబాబు సీఎం అయినప్పటి నుంచే ఫ్యాక్షనిజంపై ఉక్కుపాదం మోపారని ఆయన గుర్తుచేశారు. గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిన ఆ గొడ్డలి పార్టీ నాయకులకు తమ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎండగట్టారు.

## బార్‌లో యువకుల మధ్య గొడవ యువతని కారుతో ఢీకొని చంపిన దుండగులు

ఓ బార్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవ 18 ఏళ్ల యువతి ప్రాణం తీసింది. ఈ ఘటన చెన్నై నగరంలో చోటుచేసుకుంది. నిందితులైన బాలమురుగన్ (21), జోశ్వ (19), కిషోర్ కుమార్ (19) లను పోలీసులు అరెస్టు చేశారు. మృతురాలు విల్లుపురం జిల్లాలో నివసిస్తున్న శ్రీలంక శరణార్థి యాన్సీ (18)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విల్లుపూరం జిల్లాలో నివాసం ఉండే యాన్సీ, ఆమె స్నేహితులు చెన్నైలోని ఓ ప్రైవేట్ బార్‌కి వెళ్లారు. అక్కడ యాన్సీ గ్రూప్ డ్యాన్స్ చేస్తుండగా.. అక్కడే ఉన్న మరో పురుషుల బృందం వాగ్వాదం పెట్టుకుంది. చిన్నపాటి గొడవ చిలికి చిలికి పెద్ద ఘర్షణగా మారింది. ఈ క్రమంలోనే బౌన్సర్లు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇరు వర్గాలకు సర్ధి చెప్పి బయటకు పంపించారు. ఁబార్ బయట వెళ్లిన తర్వాత కూడా వారి మధ్య మరోసారి వివాదం చోటుచేసుకుంది. బౌన్సర్లు కూడా మరోసారి రంగంలోకి దిగి రెండు వర్గాలను అక్కడి నుంచి వెళ్లిపోమని కోరారు. దీంతో యాన్సీ, తన స్నేహితురాలితో కలిసి ద్విచక్ర వాహనంపై తన నివాసానికి బయలుదేరింది. మార్గం మధ్యలో వారి బైక్‌ను ప్రత్యర్థులు కారుతో ఢీకొట్టారు. అయితే యాన్సీ స్నేహితులు కారుపై రాళ్లు విసరడంతోనే ..వారు ఢీకొట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటనలో తీవ్రంగా గాయపడిన యాన్సీ అక్కడికక్కడే మృతి చెందంగా.. ఆమె స్నేహితురాలు తీవ్రంగా గాయపడింది. నిందితులను కఠిన శిక్ష విధించాలని మృతురాలి కుటుంబం కోరింది. 18 ఏళ్లలోపు వారిని బార్‌లోకి అనుమతించినందుకు అధికారులు ఆ ప్రైవేట్ బార్‌ను సీజ్ చేశారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చేపట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు.

## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల

సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ , జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత దిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరుణ్‌జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.

## నెల్లూరు నగరంలో చైన్ స్నాచర్ల బీభత్సం ఒకేరోజు ముగ్గురు మహిళల మెడగొలుసులు చోరీ

నెల్లూరు నగరంలో చైన్ స్నాచర్లు బీభత్సం సృష్టించారు. ఒకే రోజు ముగ్గురు మహిళల మెడల్లో బంగారు గొలుసులను అపహరించడం తీవ్ర కలకలం రేపింది. జేమ్స్ గార్డెన్, పడరుపల్లి, చిల్డన్స్ పార్క్ ప్రాంతాల్లో దుండగులు బరితెగించారు. ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా చోరీలు సాగాయి. మొత్తం 9 సవర్ల బంగారు గొలుసులు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. బాధిత మహిళల ఫిర్యాదు మేరకు నవాబుపేట, వేదాయపాలెం, బాలాజీనగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు చైన్ స్నాచర్లను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చోరీ జరిగిన ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఒకే రోజు మూడు ప్రాంతాల్లో దుండగులు చోరీకి పాల్పడటం స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. చైన్ స్నాచర్లను వెంటనే పట్టుకోవాలని వారు కోరుతున్నారు.

## సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఆత్మహత్య

:పెళ్ళైన రెండేళ్లకే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అనుమానాస్పద స్థితిలో మరణించిన సంఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లఖ్‌నవూకు చెందిన సాగర్ రాజ్‌పుత్‌కు 2024లో కాన్పూర్‌కు చెందిన మాన్సితో పెళ్లయింది. మాన్సి తల్లిదండ్రులు వరకట్నం కింద 7 లక్షల నగదు, ఇంటి సామాన్లు, ఇతర బహుమతులు ఇచ్చారు. కొంతకాలం వీరి కాపురం బాగానే సాగింది. ఇద్దరూ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లుగా స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

# చెట్టు నుంచి దింపిన తాజా కల్లు రుచి చూసిన చంద్రబాబు...

ముఖ్యమంత్రి చంద్రబాబు 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతున్నారు. సోమవారం కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో పర్యటించిన ఆయన, కల్లుగీత కార్మికుడు పోలరపు సింహాచలం ఇంటికి స్వయంగా వెళ్లారు. ఆయనకు రావాల్సిన పింఛనును చేతికి అందించి ఆశ్చర్యపరిచారు.ఈ సందర్భంగా సింహాచలం కుటుంబ సభ్యులతో మాట్లాడిన సీఎం, వారి జీవన విధానం గురించి ఆరా తీశారు. అత్యంత శ్రమతో కూడిన కల్లుగీత వృత్తిలోని కష్టనష్టాలు, ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో, తమకు సొంత ఇల్లు లేదని సింహాచలం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. ఆ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం, తాటి చెట్టు నుంచి కల్లు తీసే విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. గీత కార్మికులు అప్పుడే తీసిన తాజా తాటి కల్లును రుచి చూశారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను, ఫొటోలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. పేద ప్రజల సంక్షేమమే తన ప్రభుత్వ లక్ష్యమని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు:

జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు.

**సుపరిపాలన చూసి ఓర్వలేకే కుతంత్రాలు**గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు.ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలత్తాయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు.

**విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి** జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

**సంక్షేమంతో పాటు ఉపాధి, అభివృద్ధి** సంక్షేమంతో పాటు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. పీఎం సేతు కింద ఏటా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం. కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించాం. ఎన్నో ఏళ్ల కల అయిన విశాఖ రైల్వే జోన్ కూడా సాకారమైంది" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేసి విశాఖకు నీరందిస్తామని హామీ ఇచ్చారు.

**ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్** పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చి నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తెస్తున్నాం. 'సంజీవని' పేరుతో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెడతామని, శ్రీకాకుళం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు.

**దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు** సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకే 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నిలుస్తున్న 'బంగారు కుటుంబాల'తో ఆయన మాట్లాడారు. అనంతరం, వేదిక వద్దకు వచ్చిన ఓ దివ్యాంగ అభిమానిని ఆప్యాయంగా పలకరించి, అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. అతనికి ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలత కలిగి ఉందని ఆయనకు మంత్రి లోకేష్ వివరించారు. అలాగే డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఏఐ, డేటా హైపర్ స్కేల్ హబ్‌గా విశాఖ నగరం ఆవిర్భవిస్తోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ తదితర ప్రధాన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ సోదాహరణగా వివరించారు. విశాఖపట్నం నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎయిర్ ట్రంక్ సీఈవోకు లోకేష్ స్పష్టం చేశారు. మల్టీ – గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై తాము దృష్టి సారించామన్నారు. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని రాబిన్ ఖుదాకు లోకేష్ చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా తమ వద్ద సిద్ధమవుతున్నాయని చెప్పారు. ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలిసారి రాబిన్ ఖుదాతో మంత్రి లోకేష్ తొలిసారి సమావేశమయ్యారు. ఆ తర్వాత భారత్‌లో విస్తరణ కోసం ఎయిర్ ట్రంక్ సంస్థ బృందం పలుమార్లు ఏపీ ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది. భారత్‌లో ఒక ఎ÷–లాట్ ఫాం ఏర్పాటు చేసిన తర్వాత విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. మరో వైపు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎయిర్ ట్రంక్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. ముంబయి, చెన్నై, హైదరాబాద్‌లలో ఆ సంస్థ ప్రాజెక్టులు కలిగి ఉన్నాయి. ఇదిలావుంటే ముంబై పర్యటనలో సిఎం ఫడనవీస్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. ఎపి అభివృద్ధి, వివిధ కంపెనీల ఏర్పాటుపై చర్చించారు.

# నంద్యాలలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ





## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 01( నంది పత్రిక )** నంద్యాల టౌన్ 21 వ వార్డు ఇందిరానగర్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీదేవి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ లబ్ధిదారులకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు పింఛన్లు చేరుతున్నాయన్నారు . భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి రూ. 4,000, 6,000, 10,000, 15,000 రూపాయలు పింఛన్ అందిస్తూ, వృద్ధులు, పేద ప్రజల ఆరోగ్యం, మందుల అవసరాలకు ఈ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని . అందుకే ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో తాము స్వయంగా భాగస్వామ్యం అవుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇందిరానగర్ పరిధిలో రైల్వే లైన్ విస్తరణ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల నివాస సమస్యలను మంత్రి ఫరూక్ పరిశీలించారు. రైల్వే లైన్ పక్కన ఉన్న పేద ప్రజల భద్రత, నివాస అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడామని, అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్ళు లేదా ప్రత్యామ్నాయ నివాస స్థలాలు (పట్టాలు) ఎక్కడ కేటాయించవచ్చో పరిశీలించి తగిన నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నంద్యాలలో నివసిస్తున్న ప్రతి పేదవాడికి ఒక శాశ్వతమైన ఇల్లు ఉండాలనేదే తమ ప్రభుత్వ నిబద్ధత అని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వాకా శివశంకర్ యాదవ్, 21వ వార్డ్ టీడీపీ నాయకులు జయప్రకాష్ , తిమ్మయ్య,

వెంకటసుబ్బయ్య, పుష్పరాజ్, కే సుబ్బయ్య ,ఈ సుధాకర్ ,జి వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసులు, జి మధు మోహన్ రెడ్డి , రాము రాయల్ , భూపాల్ , సాల్మన్, దీపక్ , చెన్నమ్మ , శ్రావణి, నిరంజన్, జేయుసేనయ్య, రామస్వామి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, గఫూర్ మరియు మున్సిపల్, రెవెన్యూ అధికారులు, పార్టీ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ప్రపంచ రికార్డు సృష్టించిన నంద్యాల చిన్నారి కె. నాగ సారిక

## కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలు ఒప్పజెప్పి 'వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు!

## చిన్నారి కె. నాగ సారిక ను అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 01 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం నూనెపల్లె హరిజనవాడ కు చెందిన ఒక సాధారణ కుటుంబానికి చెందిన చిన్నారి అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పింది. పట్టణంలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 3 వ తరగతి చదువుతున్న 8 సంవత్సరాల చిన్నారి కె. నాగ సారిక అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 28 సెకన్ల వ్యవధిలోనే 100 హిందీ పదాలను అనర్గళంగా, స్పష్టమైన ఉచ్చారణతో అప్పగించి ఈ ఘనత సాధించింది. ఈ అద్భుతమైన ప్రతిభకు గుర్తింపుగా ప్రఖ్యాత వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నాగ సారికను వరల్డ్ రికార్డ్ హోల్డర్ గా ప్రకటిస్తూ అధికారిక ధృవీకరణ పత్రం మరియు బంగారు పతకాన్ని అందజేసింది. 7 నుండి 9 సంవత్సరాల వయస్సు గల పిల్లల విభాగంలో అత్యంత వేగంగా 100 హిందీ పదాలను ఉచ్ఛరించిన చిన్నారిగా ఆమె ఈ గ్లోబల్ రికార్డును తన పేరిట లిఖించుకుంది. చిన్నారి కె. నాగ సారిక సాధించిన అంతర్జాతీయ గుర్తింపు పై రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ప్రత్యేకంగా చిన్నారిని



అభినందించారు . వార్డు పర్యటనలో భాగంగా చిన్నారి ప్రతిభను తెలుసుకున్న ఆయన, స్వయంగా పాపను అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి చెందిన ఒక సాధారణ కుటుంబంలోని చిన్నారి నాగ సారిక, ఇంత చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో 'వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించడం మన నంద్యాల జిల్లాకే కాకుండా, మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఎంతో గర్వకారణం అన్నారు . కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలను స్పష్టంగా ఉచ్ఛరించడం సాధారణ విషయం కాదని, ఇది ఆ చిన్నారి అసాధారణ జ్ఞాపకశక్తికి మరియు పట్టుదలకు నిదర్శనం అన్నారు . పాపను ఇంత చక్కగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన హిందీ ఉపాధ్యాయురాలికి నా అభినందనలు తెలిపారు . భవిష్యత్తులో ఈ చిన్నారి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మరియు దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదగడానికి మా ప్రభుత్వం తరపున మరియు నా వ్యక్తిగతంగా అన్ని విధాలా పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి ఫరూక్ చిన్నారికి మెడలో గోల్డ్ మెడల్ వేసి, సర్టిఫికెట్‌ను ఇచ్చి, పాపను ఆశీర్వదించారు. మంత్రి గారి అభినందనలు తమకు ఎంతో సంతోషాన్ని, మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని చిన్నారి తండ్రి సుబ్బరాయుడు కృతజ్ఞతలు తెలిపారు

# వైసిపి డ్రామాలను ప్రజలు నమ్మరు



## నంద్యాల ఘటన వెనుక వైసిపి ముందస్తు వ్యూహం ఆ నెపం ప్రభుత్వంపై నెట్టడమే వారి కుట్ర : మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 01 ( నంది పత్రిక )** నిన్నజరిగిన దుర్ఘటన పూర్తిగా ముందస్తు ప్రణాళికాబద్ధంగా జరిగిన కుట్ర అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ కావాలనే ఒక పద్ధతి ప్రకారం డ్రామాలాడి, ఆ నెపాన్ని ప్రభుత్వం మీద, తమ పార్టీ మీద నెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అభిమానులు, కార్యకర్తలు లేరా? అందరూ వీడియోలు తీసి పంపుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఘటనతో మంత్రి ఫరూక్ కు కానీ, తెలుగుదేశం పార్టీకి కానీ, టీడీపీ పార్టీ సభ్యులకి గాని, టిడిపి నాయకులకు గాని ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ తరహా పనులు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ మోహన్ రెడ్డి కి ఇలాంటి డ్రామాలు ఆడటం మొదటి నుంచి అలవాటేనని గతంలో కోడికత్తి ఉదంతం, అలాగే ఎన్నికల ముందు తలకు దెబ్బలు తగిలించుకుని తెల్లవారేసరికి బ్యాండేజి స్టిక్కర్ పక్క మార్చడం వంటివి ప్రజలందరూ చూశారన్నారు . ఇప్పుడు కూడా తలలు పగలగొట్టుకుని మాపై నిందలు వేయడం వారి నైజానికి నిదర్శనం అన్నారు. జగన్ మోహన్ రెడ్డి తన సొంత చెల్లెళ్లకు ఆస్తి ఇవ్వకుండా రోడ్డున పడేశారని . షర్మిల ఆస్తి పంపకాల కోసం పోరాటం చేస్తోంది నిజం కాదా? అని ప్రశ్నించారు. 2002-2003 ప్రాంతంలో రాజశేఖర్ రెడ్డి కి హైదరాబాద్ లో ఉన్న ఆస్తి తప్ప మరేమీ లేదని . ఆ విషయాన్ని స్వయంగా ఆయనే నాతో చెప్పారని అన్నారు . అప్పట్లో ఆ ఫైల్ నా వద్దకు వచ్చినప్పుడు, కోర్టుల పరిధిలో ఉన్నా కూడా మానవతా దృక్పథంతో క్యాబినెట్ లో ఆమోదించి వారికి సహాయం చేశాం అని గుర్తుచేశారు . సొంత తండ్రి సంపాదనను చెల్లెళ్లకు కూడా పంచకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తి, ఈరోజు ఇతరులపై బురదజల్లడం హాస్యాస్పదమన్నారు. తాము ఎల్లప్పుడూ నంద్యాల ప్రాంతంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడటానికి కృషి చేస్తున్నామని, శాంతిభద్రతలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. బయటి నుంచి వచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తూ ప్రశాంతతను భంగపరిచే పద్ధతి మంచిది కాదని హితవు పలికారు. ప్రశాంతమైన వాతావరణంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు

# లబ్ధిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా

### జిల్లాలో జూన్ మాసంలో 2,34,764 మందికి రూ.104.06 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందచేస్తూ, జూన్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 34 వేల 764 మంది లబ్ధిదారులకు రూ. 104.06 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక దేవ నగర్ కాలనీ లో నిర్మల, శివ శంకర్ లకు వైకల్య పెన్షన్, ఆది లక్ష్మి, ఝాన్సీ రాణి లకు వితంతువు పెన్షన్ లను, వెంకట రమణ రెడ్డి కు వృద్ధాప్య పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు... ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో, వికలాంగులతో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడుతూ ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా, అని కలెక్టర్ ఆరా తీశారు. పెన్షన్ ఎప్పటి నుండి వస్తుందని, వచ్చిన పెన్షన్ ను దేని కోసం వినియోగించుకుంటున్నారని కలెక్టర్ పెన్షన్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను కేసి కెనాల్ లో పడివేయకుండా తడి చెత్త, పొడి చెత్త గా విభజించి పారిశుధ్య సిబ్బంది ఇంటి ఇంటికి చెత్త సేకరణకు వచ్చిన సమయంలో వారికి అందచేయాలని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. కేసి కెనాల్ వద్ద మున్సిపల్ వారు చెత్తబుట్టలను ఏర్పాటు చేశారని చెత్తను బయట పడవేయకుండా అక్కడ ఏర్పాటు చేసిన చెత్తబుట్టలలో చెత్త వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ లను లబ్ధిదారులకు అందచేయడంలో తొలిరోజే 100 శాతం పెన్షన్ పంపిణీ చేయాలని, ఒకటీ, అరా మిగిలిపోతే రెండో రోజు కల్లా పూర్తిస్థాయిలో పింఛన్ల పంపిణీ పూర్తి కావాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి ని ఆదేశించారు.. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ కొంకతి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు..



# 3 న దేవాలయ భూములు వేలం

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 1:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్దదేవలాపురం నారాయణపురం గ్రామాలలోని దేవాలయ భూములను ఈ నెల మూడున వేలంపాటలు నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ సోమవారం పేర్కొన్నారు. నారాయణపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి 73 సెంట్లు భూమి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానమునకు సంబంధించిన 23.96 సెంట్ల భూమికి వేలం పాటలను నిర్వహిస్తామని తెలిపారు. పెద్దదేవరాపురం గ్రామంలోని వరదరాజ స్వామి, ఆంజనేయ లింగమయ్య స్వామి దేవస్థానములకు సంబంధించిన భూములకు వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వేలం పాటల్లో పాల్గొనదలచిన వారు వెయ్యి రూపాయల డిపార్ట్ ను చెల్లించి వేలం పాటల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. దేవస్థానమునకు సంబంధించిన భూములను ఒక సంవత్సరమునకు అనగా 2026 - 2027 వరకు కౌలుకు వేసుకునేందుకుగాను వేలంపాటలు నిర్వహిస్తామని ఈవో నాగప్రసాద్ పేర్కొన్నారు. వేలంపాటలు నిర్వహించిన తర్వాత మొత్తం సొమ్మును అక్కడికి అక్కడే చెల్లించాల్సి ఉంటుందని, గతంలో వేలంపాటలు పాడి బకాయిలు ఉన్నవారు, వారి కుటుంబ సభ్యులు వేలం పాటల్లో పాల్గొనేందుకు అనర్హులని ఈవో నాగప్రసాద్ పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### అధికారులు ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలి

### ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు భూముల సమస్యలు, గృహ స్థలాల కేటాయింపు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాల అమలు, విద్య, పెన్షన్లు, రహదారులు తదితర అంశాలకు సంబంధించిన వినతులను సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు అందజేసిన వినతులను శాఖలవారీగా నమోదు చేసి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, పరిష్కారం అయ్యే వరకు సంబంధిత అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ సుబ్బయ్య, ఏడి సర్వేయర్ మురళి కృష్ణ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ వినియోగం తప్పనిసరి..





**భౌతిక ఫైళ్ళకు ఇక పై తావులేదు**

**కఠిన ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

**ఫైళ్ల పరిష్కారం లో జాప్యంపై సీరియస్**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైయస్సార్ కడప బ్యూరో చీఫ్ జూన్1నంది పత్రిక :** డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల నిర్వహణ కేవలం ఈ-ఆఫీస్ ద్వారానే తప్పనిసరిగా జరగాలని, భౌతిక ఫైళ్లను వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ సమావేశపు హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు డిఆర్ఓ మల్లికార్జునుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి అధికారి ఈ ఆఫీసు ద్వారా ఫైల్స్ పంపాలని గత ఆరు నెలలుగా ఆదేశాలు ఉన్నప్పటికీ,కొన్ని కార్యాలయాల్లో అంతర్గత ఫైళ్లను ఇంకా భౌతికంగానే నడుపుతున్నారని,ఇది క్రమశిక్షణారాహిత్యమే కాకుండా చట్టవిరుద్ధమని ఆయన హెచ్చరిస్తూ,ప్రతి కార్యాలయం నుండి ఈ ఆఫీసు ద్వారా ఫైల్స్ పంపాలని ఆదేశించారు.ప్రతి అధికారి తమ లాగిన్ లోకి వచ్చిన ఫైల్‌ను గరిష్టంగా రెండు రోజుల్లోపు పరిష్కరించాలని, జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లావ్యాప్తంగా ఆడిట్ బృందాలతో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అందే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికం గానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు.. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు. కడప మండలం రవీంద్ర నగర్ కు చెందిన చిట్టిబోని కృష్ణయ్య తనకు పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. కడప మండలం శంకరాపురం కు చెందిన చీదెళ్ళ సులోచన తనకు వితంతు పించన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. కడప చిన్న చౌక్ కు చెందిన గోలి ఈశ్వరీ దేవి ఫ్లాట్ నెం.13, 14 హద్దులు చూపమని, సర్వే నెం.204/2, 204/3 స్థలములో(ఎకరా 8 సెంట్ల స్థలము) గత సంవత్సరము నుండి తిరుగుచున్నాను. రెవెన్యూ వారు ఇది భూ సమస్య అని త్రిప్పుచున్నారని. వీరి భూమికి రీ సర్వే నిర్వహించి న్యాయం చేయాలనీ అర్జీ సమర్పించారు. సికేదిన్నె మండలం చెర్లోపల్లి కి చెందిన ఎం.సుబ్బారాయుడు తాను ఏ పనీ చేయలేనని ముగ్గురు పిల్లల పోషణ భారంగా ఉందని తనకు పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ అర్జీని సమర్పించారు.

కడప నగరానికి చెందిన ఎం పర్వీన్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయుటకు అర్జెంట్ సమర్పించారుఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి,పర్యాటక శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా పరిషత్ సి ఇ ఓ రామచంద్రారెడ్డి,ఎస్ఎస్ఏ పి ఓ అనురాధ, ఎస్డీసిలు శాంతమ్మ, వెంకటపతి, రంగస్వామి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకట పతి, జడ్పి సిఇఓ రామచంద్రా రెడ్డి, డిఆర్డిఏ పిడి జి.రాజ్యలక్ష్మి,డిప్యూటీ కలెక్టర్లు రంగస్వామి,ఇన్చార్జి డిపిఓ వెంకట సుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు సృజనాత్మక పోటీలు

**పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం జూన్ 5న నిర్వహణ**

**విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ మరియు వాతావరణ మార్పుల పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో వివిధ సృజనాత్మక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంబంధించిన పోస్టర్ ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జూన్ 5వ తేదీన నిర్వహించనున్న ఈ పోటీలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు మరియు పర్యావరణ బాధ్యతాభావాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో పోస్టర్ & డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వం, రీల్/షార్ట్ వీడియో తయారీ, వ్యర్థ పదార్థాలతో వినూత్న వస్తువుల తయారీ, ఫోటోగ్రఫీ, సైన్స్ & ఇన్నోవేషన్ మోడల్, స్లోగన్ రచన వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ గా నిర్ణయించబడిన నేపథ్యంలో ప్రకృతి పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ, పచ్చదనం పెంపు, కాలుష్య నివారణ మరియు సుస్థిర అభివృద్ధి అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాల్గొనుటకు ధ్రువపత్రాలు అందజేయడంతో పాటు ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. యువతలో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాభావం పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాలు, నమోదు ప్రక్రియ కోసం విడుదల చేసిన పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చని లేదా సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని, భావితరాలకు పరిశుభ్రమైన, హరితభరితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి విద్యార్థి తన వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో వెంకట రమణారెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది





**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**డీసీ పల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని రైతులతో కలిసి సందర్శించిన మంత్రి**

**క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకున్న మంత్రి ఆనం**

**రైతులు ఆందోళన చెందవద్దని.. అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఆనం భరోసా**

**మర్రిపాడు జూన్ 1నంది పత్రిక :** పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్యలు, మార్కెటింగ్ ఇబ్బందుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.సోమవారం ఉదయం మర్రిపాడు మండలం డీసి పల్లి పొగాకు వేలం కేంద్రాన్ని స్థానిక రైతులతో కలిసి మంత్రి ఆనం సందర్శించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు. పొగాకు రైతులందరూ తమ ఇబ్బందులను మంత్రికి కూలంకషంగా వివరించి, గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ పొగాకు సాగులో ఒక సంవత్సరం మంచి దిగుబడి వస్తే, మరో సంవత్సరం వరదలు, కరువు, తెగుళ్లు, వాతావరణ మార్పులు వంటి అనేక ప్రతికూల పరిస్థితులు ఎదురవుతుంటాయని మంత్రి పేర్కొన్నారు. అలాంటి సందర్భాల్లో రైతులకు ప్రభుత్వం అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తోందన్నారు.పొగాకు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాసినట్లు వెల్లడించారు. త్వరలో ఢిల్లీలో జరిగే సమావేశాల్లో పాల్గొని రైతుల సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి వివరించనున్నట్లు చెప్పారు.పొగాకు కొనుగోళ్లలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కంపెనీలను కోరుతామని తెలిపారు. చిన్న వ్యాపారులు కొనుగోలు చేసిన పొగాకును పెద్ద కంపెనీలు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఆ లాభాల్లో రైతులకు కూడా ప్రయోజనం చేకూరేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో అమలు చేసిన క్రాప్ హాలిడే కారణంగా రాష్ట్రంలోని పొగాకు సాగు విస్తీర్ణం తగ్గిపోగా, ఇతర రాష్ట్రాలు ఆ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఉత్పత్తిని పెంచుకున్నాయని పేర్కొన్నారు. ఫలితంగా పొగాకు ఉత్పత్తి కోటాల పంపిణీలో రాష్ట్రానికి నష్టం జరిగిందని వివరించారు. ఈ అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.పొగాకు బోర్డు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. పొగాకు నిల్వ, మార్కెటింగ్, ధరల స్థిరీకరణ అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు .రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరఫున అన్ని విధాల కృషి చేసి మంచి ధర కల్పించి రైతులు నష్టపోకుండా ఆదుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొగాకు రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు, వేలం కేంద్ర నిర్వహణ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## గ్రామీణ యువత ఉపాధి సాధనకు డీడీయూ-జీకేవై శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

**ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి**



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో...**గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు నాణ్యమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలు చేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో డీడీయూ-జీకేవై 2.0 ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల ప్రచార పోస్టర్‌ను సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఆధునిక ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ద్వారా వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. డీడీయూ-జీకేవై 2.0 ద్వారా కస్టమర్ ఇంగ్లీష్, హాస్పిటాలిటీ, టెలికాం, గ్రీన్ జాబ్స్ వంటి డిమాండ్ ఉన్న రంగాల్లో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతకు పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు సంబంధిత రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్లేస్‌మెంట్ సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నైపుణ్యాల పెంపుదల ద్వారా యువత ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు తమ కుటుంబాల అభివృద్ధికి కూడా తోడ్పడగలరని అన్నారు. జిల్లాలో అర్హులైన నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో నమోదు చేసుకుని ఈ కార్యక్రమంలో పాల్గొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ సుబ్బయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, నైపుణ్యాబివృద్ధి ఉపాధి కల్పన అధికారి దీప్తి, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, స్వర్ణ గ్రామ /స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీలకు రాజ్యసభలో ప్రాతినిధ్యం కల్పించాలి

**షేక్ బషీర్ అహ్మద్**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలలో ఒక స్థానాన్ని ముస్లిం మైనారిటీలకు కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధినేత, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బషీర్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం సమాజానికి చెందిన అభ్యర్థులకు ప్రాతినిధ్యం లభించలేదు. ఈ నేపథ్యంలో మైనారిటీలకు రాజ్యసభ ద్వారా అవకాశం కల్పించడం సముచితమైన నిర్ణయంగా ఉంటుంది.గతంలో తెలుగుదేశం



పార్టీ మైనారిటీలకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తూ లాల్‌జాన్ బాషా , సైఫుల్లా బేగ్ వంటి నాయకులను రాజ్యసభకు పంపిన చరిత్ర కలిగి ఉంది. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ

ఈసారి కూడా ముస్లిం సమాజానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాము.ఈ సందర్భంగా విద్యావంతుడు, పార్టీకి విధేయుడు, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నాయకుడు, శాసనమండలిలో అమరావతి రాజధాని పరిరక్షణ కోసం గట్టిగా పోరాడిన యోధుడు హాజీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ ని రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము హాజీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ కి అవకాశం కల్పించడం ద్వారా ముస్లిం మైనారిటీలకు సముచిత ప్రాతినిధ్యం లభించడమే కాకుండా, పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేస్తున్న కార్యకర్తలకు కూడా ప్రోత్సాహం లభిస్తుంది.

## ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

**ఏఐటీయూసీ డిమాండ్**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో ....** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం శ్రీ శక్తి పథకం ప్రవేశపెట్టిన ధార మహిళా ప్రయాణికులు సంఖ్య పెరిగిందని బస్సులు తక్కువ ఉండడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచి ప్రజలు సుఖమంతమైన ప్రయాణం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా సమితి డిమాండ్ చేసింది.సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి ఏఐటీయూసీ జిల్లా బృందం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, నగర అధ్యక్షులు జి చంద్రశేఖర్ మాట్లాడుతూ జూన్ నెలలో విద్యాసంస్థల ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు కళాశాలకు వెళ్లేందుకు బస్సులు నూతనంగా ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలోనే నూతనంగా కొనుగోలు చేసే విద్యుత్ బస్సులను కూడా ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తూ ఖాళీగా ఉన్న ఆర్టీసీ సిబ్బంది నియామకాలు చేపట్టాలని, అదేవిధంగా ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చే డీలక్స్ సూపర్ లగ్జరీ బస్సుల సంఖ్యను పెంచడం వల్ల ప్రభుత్వం కు కూడా ఆదాయం వస్తుందని దీనిలో దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల బస్సుల సంఖ్య పెంచి ప్రజలు సుఖమంతమైన ప్రయాణం చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఏవిచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...





**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 132 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 132 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) కడప జిల్లా ఎర్రగుంట్లకు చెందిన మల్లికార్జున సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నమ్మించి రూ. 3 లక్షలు తీసుకుని ల్యాప్‌టాప్ మాత్రమే నా కుమారుడి కి ఇచ్చి మోసగించాడని తుగ్గలి మండలం , పగిడిరాయి కొత్తూరు గ్రామానికి చెందిన హరీష్ చంద్ర ఫిర్యాదు చేశారు. 2)బెంగళూరులోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి బెంగళూరులో ఉద్యోగం చేస్తున్న మల్లు నవీన్ కుమార్ రెడ్డి రూ. 1 లక్ష 50 వేలు తీసుకుని మోసానికి పాల్పడ్డాడని, ఓర్వకల్లు మండలం, గుట్టపాడు గ్రామానికి చెందిన హరికృష్ణ చేశారు. 3) మొదటి భార్యకు ఇల్లు అగ్రిమెంట్ రాసిస్తామని హామీ ఇచ్చి, రెండో భార్య పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించి, ఆ ఇంటి పై రుణం తీసుకుని మొదటి భార్య కు, పిల్లల కు అన్యాయం చేశారని , ఈ విషయం పై విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని కర్నూలు మండలం, జి. శింగవరం గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ ఫిర్యాదు చేశారు. 4) 14 సంవత్సరాల నుండి నా కుమారులు రాముడు, లోకేష్ ఆస్తిని అనుభవిస్తున్నారు. అయితే ప్రస్తుతం నన్ను, నా కుమార్తెలను పట్టించుకోవడం లేదు. నాకు 70 సంవత్సరాల వయస్సు వచ్చింది. కనీసం అన్నం కూడా పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. మాకు న్యాయం చేయాలని గోనెగండ్ల మండలం , చిన్నమర్రివీడు గ్రామానికి చెందిన ఈరమ్మ ఫిర్యాదు చేశారు.

5) కెనరా బ్యాంకు లో మినీ బ్యాంక్ పాయింట్ నిర్వహిస్తూ, కెనరా బ్యాంకు ఉద్యోగినని చెప్పుకుంటూ అందరిని నమ్మించాడు. రైతులు , ఖాతాదారుల నుంచి పొదుపు రుణాలు , మార్ట్ గేజ్ రుణాలు మరియు ఇతర లావాదేవీల పేరుతో ప్రజల నుండి రూ. 6 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి బ్యాంకులో జమ చేయకుండా దుర్వినియోగం చేసి , ఐపి నోటిసులు ఇచ్చి మోసం చేసి ఉడాయించిన హరి కుమార్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సి. బెలగల్లు మండలం , కాంపాడు గ్రామంకు చెందిన నాగన్న, ఓంకార్ ఫిర్యాదు చేశారు. 6) తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ఉన్న ధనలక్ష్మి యూనివర్సిటీలో మా కుమారుడు రెహాన్ బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇంటికి వచ్చాడు. ఎందుకు వచ్చావు అని బాగా చదువుకోవాలని మందలించడంతో ఇంటి నుంచి ఎక్కడికో వెళ్లిపోయాడు. అతని ఆచూకీ కనిపెట్టి న్యాయం చేయాలని కర్నూలు, సంపత్ నగర్ కు చెందిన సవీనా బేగం ఫిర్యాదు చేశారు. 7) కోర్టులో ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా విత్తనం వేసిన పొలాన్ని ట్రాక్టర్ తో దున్నించి అన్యాయం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని నందవరం మండలం, కనకవీడు గ్రామానికి చెందిన నాగన్న గౌడ్ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్ , రామయ్య నాయుడు , రామాంజులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదు అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు అందించాలి

**పీజీఆర్ఎస్ అర్జీలపై అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలి**

**రీ ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసులను పూర్తిగా తగ్గించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించి, వాటి పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా సమర్థవంతంగా పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారంలో జాప్యం ఉండకూడదని పేర్కొన్నారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. సమస్యను వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని పరిస్థితుల్లో, అందుకు గల కారణాలను పూర్తిగా వివరించి, తీసుకోబోయే చర్యలపై కూడా పిటిషనర్లకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు.పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత మరియు బాధ్యతాయుత వైఖరి కనిపించాలన్నారు.అదేవిధంగా ఎస్సీ కమిషన్‌కు అందిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, వాటికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్ లను వెంటనే సమర్పించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమిషన్‌కు సంబంధించిన అంశాలలో ఎలాంటి జాప్యానికి అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, ఏడి సర్వేయర్ మురళీకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలోకి వెళ్లాలి

**అధికారులకు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం**

**పిజిఆర్‌యస్‌లో 16 అర్జీల స్వీకరణ**




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంతో పాటు వివిధ రూపాల్లో వచ్చే అర్జీల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలని, కింది స్థాయి సిబ్బందిని బాధ్యులు చేయడం సరికాదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. సోమవారం. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల ప్రజల నుండి 16 అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ & ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఇంచార్జ్ సిటి ప్లానర్ వెంకటరమణ, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి..

**యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి**




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, అక్రమాలు మరియు అర్హులైన అభ్యర్థులకు జరిగిన అన్యాయాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ బాధితురాలు షేక్ హసీనాబీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి, బుట్టా ప్రతుల్ కలిసి కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా షేక్ హసీనాబీ మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షలో అర్హత సాధించి అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ చివరి దశలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యాక ఉద్యోగం వచ్చినట్లు సమాచారం అందినా, అనంతరం ఎలాంటి కారణం చెప్పకుండా నియామక పత్రం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. తనలాంటి ఎన్నో మంది అభ్యర్థులు అన్యాయానికి గురయ్యే అవకాశముందని పేర్కొంటూ నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.అనంతరం కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ.లక్షలాది నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సంబంధించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మెరిట్ జాబితాల వెల్లడిలో పారదర్శకత లేకపోవడం, ఎంపిక ప్రక్రియపై సందేహాలు నెలకొనడం, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు దక్కకపోవడం వంటి అంశాలు యువతలో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రశ్నాపత్రాల నిర్వహణ, ఫేక్ సర్టిఫికెట్ల వినియోగం, మెరిట్ ఎంపిక విధానం, ఉద్యోగాల కేటాయింపులో జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై సీబీఐ లేదా ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్సీ నియామకాలపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం సమర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి", "డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి", "నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు", "అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, జిల్లా కార్యదర్శి మధు, ఎమ్మిగనూరు యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్, కోడుమూరు యువజన విభాగ అధ్యక్షులు ఎం.కే. వెంకటేష్, పాణ్యం యువజన విభాగ అధ్యక్షులు దుర్గ, పత్తికొండ యువజన విభాగ అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, పాణ్యం పబ్లిసిటీ విభాగ అధ్యక్షులు సాయి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి తదితరులు పాల్గొని బాధితులకు సంఘీభావం తెలిపారు. డీఎస్సీ బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు, నియామకాలలో జరిగిన ప్రతి అవకతవకపై నిజాలు వెలుగులోకి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు స్పష్టం చేశారు.



# మాదకద్రవ్యాల సమాచారమిద్దాం.

**పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ చల్లా సూచన**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించి, ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)కు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు ప్రజల మధ్య విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరా లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని సూచించారు. సోమవారం 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం వద్ద ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజాన్ని ఈ ముప్పు నుంచి కాపాడేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలు, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం అందించడం ద్వారా నేరాల నియంత్రణకు తోడ్పడవచ్చన్నారు. పారిశుధ్య కార్మికులు నగరంలోని ప్రతి ప్రాంతంలో తిరుగుతూ విధులు నిర్వహిస్తుండటంతో, వారి సహకారం మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలకంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఈగల్ బృందం సభ్యులు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై వాటి ప్రభావం, అనుమానాస్పద కార్యకలాపాలను ఎలా గుర్తించాలి, సమాచారం ఎలా అందించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈగల్ ఎస్ఐ సుజన్, టీం సభ్యులు ఎలిషా, మాసుంవలి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పించన్ పంపిణీ కార్యక్రమం



**కల్లూరు నంది పత్రిక...** ఘనంగా పెంచల పంపిణీ కార్యక్రమంపాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నెరవాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పించన్ పంపిణీ చేయడం నెరవాడ టిడిపి లీడర్ జాఫర్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ , పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, వెల్ఫేర్ లాల్ అహ్మద్,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జాఫర్ తిరుమలేష్, మద్దిలేటి, అల్లిపీర, మద్దిలేటి, మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.. అధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశం




**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 01 ( నంది పత్రిక )** ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా నంద్యాల నియోజకవర్గంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించబడింది. ఈరోజు నంద్యాలలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో మంత్రి ఫరూక్ స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను, ఇబ్బందులను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను (వినతి పత్రాలను) ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా దర్బార్‌కు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చట్టపరిధిలో ఉన్న సమస్యలను సత్వరమే మరియు గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.




## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై విధిస్తున్న పనులను తక్షణమే ఉపసంహరించుకోవాలి సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిద్దయ్య




**కర్నూల్ ప్రతినిధి నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి కార్యవర్గ సమావేశం సోమవారం చంద్ర రాజేశ్వరరావు భవనంలో కామ్రేడ్ భద్రకుమార్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని ధరలు తగ్గిస్తామని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్ల డబ్బును వెనక్కి తెస్తామని గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను నియంత్రించి ధరలు పెరగకుండా చూస్తామని చెప్పి 2014 ఎన్నికలకు ముందు దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఈ దేశాన్ని దాదాపుగా 12 సంవత్సరాలుగా పాలిస్తున్న ఇప్పటిదాకా నల్లధనం వెనక్కి రాలే పెరిగే డీజిల్ పెట్రోల్ ధరలు నియంత్రించలే నిరుద్యోగ సమస్యని పరిష్కరించలే మరి దేనికోసం ఈ దేశానికి ప్రధానిగా ఉన్నారో ఉన్నవాడికి ఊడిగం చేస్తూ ఆదాని అంబానికి ఈ దేశాన్ని తాకట్టు పెడుతున్నారని తక్షణమే ఈ దేశంలోని ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పి ప్రధాని పదవి నుండి దిగిపోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ రాష్ట్రంలో ఓఎన్జి నుండి వెలువడే గ్యాస్ను మన రాష్ట్ర ప్రజల అవసరాల నిమిత్తం 50 శాతం మన రాష్ట్రానికి పెట్టుకొని మిగిలిన మిగతా గ్యాస్ను వేరే రాష్ట్రాలకి తీసుకెళ్లొచ్చని పెంచిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మరియు సీనియర్ నాయకులు కామ్రేడ్ కే జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల, 2 వ తారీకు నుండి 8వ తారీకు వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేసి 9వ తారీఖు కలెక్టరేట్ దగ్గర జరిగే రాస్తారోకో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి కార్యదర్శి కార్యక్రమాలను సమావేశంలో ప్రవేశపెట్టగా పలు అంశాల పైన తీర్మానించడం జరిగినది మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక సంస్థల ఎన్నికలలో నగరంలో దాదాపు 10 వార్డులకు పోటీ చేయాలని గెలిచి ప్రజల సమస్యలను కార్పొరేషన్ లో బలంగా వినిపించడానికి కలిసొచ్చే శక్తులను కలుపుకొని ముందుకు పోవాలని సమావేశంలో తీర్మానించడం జరిగినది ఈ సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శి మహేష్ కార్యవర్గ సభ్యులు నాగరాజు బిసన్న కుమార్ గిడ్డమ్మ భారతి రామచంద్ర నల్లన్న సురేష్ అన్వర్ కిట్టు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బండి ఆత్మకూరులో వేలం పాటలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 1:** బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ కి సంబంధించి సంత మార్కెట్ బండ్లమెట్ట జంతు వధశాలల వేలంపాటలను మంగళవారం సాయంత్రం నిర్వహిస్తామని పంచాయతీ కార్యదర్శి అక్బర్ సోమవారం సాయంత్రం పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు 5000 రూపాయల డిపాజిట్ ను చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. హెచ్చుపాట పాడిన వ్యక్తి మొత్తం సొమ్మును వెంటనే చెల్లించాలని తెలిపారు. అట్లు చెల్లించని పక్షంలో రెండవ పాటదారుడికి ఆ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. 2026- 27 సంవత్సరానికి సంబంధించి ఈ వేలంపాటలు ఆత్మకూరు డిఎల్డిఓ అన్వరా బేగం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని, కార్యదర్శి అక్బర్ వివరించారు.

## ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలి

-రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ అరుణకుమారి




**నంద్యాల ప్రతినిధి. జూన్ 01 . (నంది పత్రిక ):** నంద్యాల రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో జరుగుతున్న సీనియర్ ప్రొఫెషనల్ ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెడ్ క్రాస్ జిల్లా కమిటీ మెంబర్ , రెడ్ క్రాస్ ఫస్ట్ ఎయిడ్ ఎగ్జామినర్ డాక్టర్ అరుణకుమారి హాజరై రక్తస్రావం, ఎముక విరగడం,గాయం, పాము కాటు,కుక్క కాటు, ఊపిరాడకపోవడం, వడదెబ్బ పవిత్ర అంశాలపై శిక్షణ ఇచ్చారు .ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స పై అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన వారికి ఉచితంగా బేసిక్ ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## నంద్యాల పట్టణం లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ గారి విగ్రహం ను ధ్వంసం చేయటం విచారకరం.




**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 1 (నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం తగిన విచారణ చేపట్టి కట్టిన చర్యలు తీసుకోవాలనీ బిసివై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ బండారు నాగేశ్వర యాదవ్ పేర్కొన్నారు.ఈ చర్య కేవలం అనాలోచితంగా, స్వతహ గా చేశారా లేక ఎవరైనా ప్రోత్సహించారా అనేది విచారణలో తేల్చాల్సి ఉంది. ఒక వేళ ఎవరి ప్రోత్భలంతోనైనా జరిగి ఉంటే ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి చర్యల వలన అన్ని రాజకీయ పార్టీలలో వున్న సామాన్య కార్యకర్తలు బలి అవుతున్నారు. కావున అధికారులు ఇలాంటి సంఘటనలపై నిష్పక్ష పాతశీ గా విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అన్న తమ్ముళ్ళ వలె శాంతియుతంగా జీవించే ప్రజల మధ్య వర్గీకరణ , ద్వేషం పెంపొందించే అవకాశాలు కలవు. అన్ని పార్టీలలో ఉన్న సామాన్య కార్యకర్తలు సమయవనం పాటించాలి. రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలోనూ శాశ్వతంగా వుండరు . అనుకూల ,ప్రతికూల పరిస్థితులను బట్టి రాజకీయ పార్టీలు మారుతుంటారు. రాజకీయాలు ప్రజలు కి మేలు జరిగేలా ఉండాలి అంతే కానీ ప్రజల మధ్య విభజన జరిగి, వర్గాలుగా విడిపోయేలా ఉండకూడదు. ప్రజా సమస్యలు అనేకం ఉన్నాయి... అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని , ప్రజా సమస్యలపై పార్టీలకు అతీతంగా కలిసి పని చేయాలని అన్ని పార్టీల నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఇలాంటి సంఘటనలు ఎక్కువగా ప్రచారం చేసి సామాన్య ప్రజల్లో ఆందోళన కలిగించవద్దని అన్ని రాజకీయ పార్టీలకు, సామాజిక మద్యమాలకు విన్నపము చేస్తున్నాము.

## దిన్నేదేరపాడు గ్రామంలో ఇంటి పట్టాలకు స్థలాలు చూపించండి ::కోడుమూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** దిన్నేదేవరపాడు గ్రామస్తులకు 2013 సంవత్సరంలో మంజూరైన ఇంటి పట్టాలకు స్థలాలు చూపించలని సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ గేటు దగ్గర కోడుమూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ మరియు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత కర్నూలు మండల అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి గ్రామ ప్రజలు రామస్వామి అమ్మ మద్దమ్మ గోవిందమ్మ మరియమ్మ వీరితోపాటు దాదాపుగా వందమంది కలిసి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపించి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ధర్నా చేసి జిల్లా కలెక్టర్ సిరి మేడంకు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూదీన్నేదేవరపాడు గ్రామ నివాసితులకు 2013 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు దాదాపుగా 300 మంది కి ఇంటి స్థలం పట్టాలను మంజూరు చేసింది. పట్టాలు మంజూరై దాదాపు 13 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు సంబంధిత అధికారులు వీరికి స్థలాలు చూపించలేదు, సరిహద్దులు గుర్తించి స్వాధీనం చేయలేదుదీని వలన మంజూరైన పట్టాలున్న లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోలేక అద్దె ఇళ్లలో, గుడిసెలలో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై గ్రామ రెవెన్యూ అధికారులకు, ఎమ్మార్వో కి పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేదు కావున తమరు దయచేసి ఈ విషయంలో జోక్యం చేసుకొని, సంబంధిత అధికారులతో విచారణ జరిపించి, 2013లో మంజూరైన పట్టాదారులందరికీ వెంటనే స్థలాలు చూపించి, సరిహద్దులు నిర్ణయించి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు స్వాధీనం చేయించవలసిందిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అయ్యా లోకేష్ బాబు బడా బాబులకు ఒక్క రూపాయికి ఎకరాలు ఎకరాలు ఇస్తామని చెప్పారు కదా వీలైతే పట్టాదారులు ఒక్కొక్కరు మీ ప్రభుత్వానికి పది రూపాయలు చెల్లిస్తారు తక్షణమే ఇంటి స్థలాలు చూపించలని లేనిపక్షంలో అంచలంచలుగా ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటాలకు దిగుతుందని హెచ్చరించారు.



## ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను కేసు షీట్స్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలి

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని ఓ.పి విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను, రికార్డులను స్వయంగా పరిశీలించారు.. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను కేసు షీట్స్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని, అలాగే స్టాఫ్ నర్సులు తప్పనిసరిగా పేషెంట్ ఫీడ్‌బ్యాక్ ఫామ్‌లను పూర్తి చేయించాలని సూపరింటెండెంట్ ఆదేశించారు. వైద్య సేవల నాణ్యతను పెంచేందుకు ఈ రికార్డులు ఎంతో కీలకమని, ఇందులో ఎలాంటి అలసత్వం వహించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.తనిఖీల్లో శానిటేషన్ కలర్ కవర్లు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, నిబంధనల ప్రకారం బయో-మెడికల్ వ్యర్థాల విభజనకు నిర్దేశిత కలర్ కవర్లను తక్షణమే అందుబాటులో ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వీడి, ఆసుపత్రి పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డాక్టర్ వెంకట రమణ డిప్యూటీ కలెక్టర్/అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం డిప్యూటీ డాక్టర్ పద్మజ , అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కిరణ్ కుమార్ , నర్సింగ్ సూపరింటెండెంట్స్ మరియు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కుదరదు

### పారిశుద్ధ్య విభాగ సిబ్బందిపై కమిషనర్ అసహనం

### పిన్ పాయింట్ ప్రోగ్రామ్ పక్కాగా అమలు చేయాలి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షక సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకోక తప్పదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. సోమవారం ఆయన 5వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ చేశారు. అలాగే నరసింహారెడ్డి నగర్, వెంకటరమణ కాలనీ, కంట్రోల్ రూమ్, గాంధీనగర్, రాజ్‌విహార్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరి కార్మికుల ఒకరోజు వేతనం కోత విధించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కిందిస్థాయి ఉద్యోగులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయాలని సూచించారు. చెత్త సేకరణకు వెళ్లే వాహనాల్లో డస్ట్‌బిన్లు, బకెట్లు, పారలు, చీపుర్లు, నెట్ వంటి పనిముట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై చెత్త కుప్పలు ఎక్కువసేపు ఉండరాదని, లేకపోతే గాలికి చెల్లాచెదురుగా మారుతాయని అన్నారు. ప్రత్యేక పూడికతీత పనులను ఇంజినీరింగ్ విభాగ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, పనులు జరిగే సమయంలో తప్పనిసరిగా అక్కడే ఉండాలన్నారు. పిన్ పాయింట్ ప్రోగ్రామ్‌ను పక్కాగా అమలు చేయాలని, వాహనాలకు మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా కొండారెడ్డి బురుజు వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, అనిల్, మల్లికార్జున పాల్గొన్నారు.

## మెగా శాఖాహార అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** శాఖాహారాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... నగరంలోని రాఘవేంద్ర నగర్ లో గల బుద్ధ పిరమిడ్ ధ్యాన కేంద్రం నుంచి ధ్యాన కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా శాఖాహార అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు..అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రోజూ ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభించడంతో పాటు, ఒత్తిడి, ఆందోళన తగ్గి ఏకాగ్రత పెరుగుతుందన్నారు..ఇక తాను కూడా రోజు ధ్యానం చేస్తానని, ధ్యానం చేయడం ద్వారానే ప్రశాంతతో మొదటి సారి ఎంపీ టికెట్ ఇచ్చినా ఆ ఒత్తిడిని అదిగమించి విజయం సాధించానన్నారు..ఇక జంతు హింసను నివారించడం మరియు పర్యావరణ పరిరక్షణకు శాకాహారం ఎంతో దోహదపడుతుందని ఎంపీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో బుద్ధ పిరమిడ్ ధ్యాన కేంద్రం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## డోన్‌లో ముస్లిం మైనార్టీ నేత మనవడి అఖికా వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**నందిపత్రిక -డోన్** పట్టణంలోని ప్రముఖ ముస్లిం మైనార్టీ నాయకుడు అక్బర్ భాష మనవడి 'అఖికా' (నామకరణ) మహోత్సవంలో రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోమవారం డోన్ పట్టణంలో నిర్వహించిన ఈ వేడుకకు విచ్చేసిన ఆయనకు ముస్లిం పెద్దలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, అక్బర్ భాష కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములుఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డిజిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్మున్సిపల్ మాజీ చైర్మన్ సప్తశైల రాజేష్మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడుపట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డి, మలయాళ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



## వైసీపీ ధర్నాలు కేవలం రాజకీయ నిరుద్యోగంతో చేస్తున్న డ్రామాలు : మంత్రి ఎన్ఎండి ఫరూక్

### ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచి, ఇప్పుడు బురదజల్లడం సిగ్గుచేటు

### మెరిట్ లిస్టులు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి.. కుట్రలు ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు




**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 01 ( నంది పత్రిక )** నంద్యాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు చేపట్టిన ధర్నా పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదని, కేవలం ఉనికి కోసమే వారు డ్రామాలు ఆడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచిన వైసీపీ నాయకులకు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఐదేళ్లలో ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వకుండా, ఏటా 'జాబ్ క్యాలెండర్' పేరుతో నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిన చరిత్ర వైసీపీదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడుతుంటే ఓర్వలేకనే వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. నియామకాలకు సంబంధించిన మెరిట్ లిస్టులు అన్నీ పబ్లిక్ డొమైన్‌లో స్పష్టంగా అందుబాటులో ఉన్నప్పుడు, ఇంకా ఈ అనవసర రాద్ధాంతం ఎందుకని ఆయన ప్రశ్నించారు. నిత్యం కోర్టుల చుట్టూ, కేసుల చుట్టూ తిరిగే వైసీపీ నేతలు సిబిఐ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల గురించి మాట్లాడే ముందు, తమ పార్టీ నేతలపై ఉన్న అవినీతి కేసుల సంగతి ఏంటో చూసుకోవాలని హితవు పలికారు. నంద్యాల యువత చాలా చైతన్యవంతమైనదని . వైసీపీ ఆడుతున్న రాజకీయ డ్రామాలను ఇక్కడి యువత గమనిస్తున్నారన్నారు . రాజకీయ నిరుద్యోగం తట్టుకోలేక చేస్తున్న ఈ గొడవలను ఇప్పటికైనా ఆపకపోతే, రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని మంత్రి ఫరూక్ అన్నారు .

## అభిమానుల మధ్య ఘనంగా ఎంపీటీసీ రమణ జన్మదినోత్సవం



**పోరుమామిళ్ల, జూన్ 01 (నంది పత్రిక ):** వైయస్సార్ కడప జిల్లాపోరుమామిళ్ల మండలం రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో వేణుగోపాల్ స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టి జన్మదినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత పద్మావతి కల్యాణ మండపంలో అభిమానులు, యువకుల సమక్షంలో భారీ కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. రమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్వకూరి రమణ మాట్లాడుతూ తన పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన యువత, అభిమానులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సేవకే ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేటి నుండి హజ్ యాత్రికుల రాక ప్రారంభం

### యాత్ర ముగించుకుని వస్తున్న హాజీలకు స్వాగతం

### విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి వెళ్లిన యాత్రికులు తిరిగి రాక

### రోజుకు111 మంది ప్రకారం మూడు రోజుల్లో 333 మంది యాత్రికులు తిరిగి రాక

### రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు

### మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి, జూన్ 01. నంది పత్రిక:**విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు విజయవంతంగా యాత్ర ముగించుకొని తిరిగి వస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.గన్నవరం విమానాశ్రయం నుంచి రెండు దశల్లో వెళ్లిన 333 మంది ప్రయాణికులు తిరిగి వస్తున్నారని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. పవిత్ర మక్కా హజ్ యాత్ర -2026 కోసం ఆంధ్రప్రదేశ్ నుండి దాదాపు 2000 మంది యాత్రికులు బయలుదేరి వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విజయవంతంగా యాత్రను ముగించుకున్న హాజీల రాక ప్రారంభమైనట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి మొదటి దశలో ఏప్రిల్ 18,19 తేదీలలో విజయవాడ నుండి బయల్దేరిన 333 హజ్ యాత్రికులను ఎటువంటి ఇబ్బంది లేకుండా తిరిగి తీసుకురావడానికి మూడు ప్రత్యేక విమానాలలో వసతి కల్పించిన్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.సౌదీ అరేబియాలోని జెడ్డా నుండి విజయవాడకు వచ్చే యాత్రికులందరూ సురక్షితంగా, ప్రశాంతంగా తిరిగి రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మంగళ, బుధ, గురు వారం లలో విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి యాత్ర ముగించుకుని వస్తున్న హాజీ లు ప్రత్యేక విమానాల్లో చేరుకుంటారని తెలిపారు.రోజుకు 111 మంది చొప్పున మూడు రోజుల్లో, మూడు ప్రత్యేక విమానాల ద్వారా హాజీలు గన్నవరంకు చేరుకుంటారని వెల్లడించారు.2 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 01:10 గంటలకు,3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 01:00 గంటలకు,4వ తేది గురువారం రాత్రి 11:20 గంటలకు తిరుగు ప్రయాణికులతో వస్తున్న విమానాలు విజయవాడకు చేరుకుంటాయని తెలిపారు.హజ్ యాత్రికులకు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికేందుకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించడం కూడా జరిగిందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఫరూక్ తెలిపారు. హజ్ యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు హాజీలు వస్తున్న ప్రత్యేక విమాన సమయాలను గమనించవలసిందిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు.విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లివచ్చిన ప్రతి ఒక్కరికి రూ. లక్ష చొప్పున కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధి తో పనిచేస్తుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

## ప్యాపిలి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి త్వరలో చర్యలు:






### ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**నంది పత్రిక-ప్యాపిలి** ప్యాపిలి పట్టణంలోని చారిత్రాత్మక, పురాతన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన పునర్నిర్మాణానికి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఆలయాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆలయంలోని కొన్ని భాగాలు దెబ్బతిన్నాయి. దీనివల్ల భక్తుల రాకపోకలకు, దర్శనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన, ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, దెబ్బతిన్న భాగాలను చూశారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆలయ పునర్నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చారిత్రాత్మక కట్టడాల పరిరక్షణ అందరి బాధ్యత ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. చారిత్రాత్మక, పురాతన దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన చెన్నకేశవ స్వామి ఆలయాన్ని పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయించడంతో పాటు, సాంకేతిక సహకారం అందేలా ప్రత్యేక కృషి చేస్తామని భరోసా ఇచ్చారు."భక్తుల సెంటిమెంట్లతో ముడిపడి ఉన్న ఇలాంటి పురాతన ఆలయాలను నిర్లక్ష్యం చేయకుండా, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. స్థానిక ప్రజలు, భక్తులు ఆలయానికి సంబంధించిన పలు ఇతర సమస్యలను కూడా ఎమ్మెల్యేకు వివరించారు. వాటన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, ఖాజా పీర్, రాజా నారాయణమూర్తి, కొంగనపల్లి మధు, రామ్మోహన్, గండికోట రామాంజనేయులు, మధు, సుధాకర్ గుప్తా, కిట్టు, శ్రీనివాసులు, వెంకటరెడ్డి,వెంకటేష్, రమేష్, పుల్లయ్య, ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు జన్మదిన వేడుకలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఎంపీ బస్తిపాటి నాగరాజు 47వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..తన సొంత గ్రామం పంచలింగాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు కేక్ కట్ చేశారు..అనంతరం రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం, పలువురు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ కేకులు కట్ చేశారు.. తన పుట్టినరోజును పురస్కరించుకుని ఎంపీ అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తన పుట్టినరోజు రోజు వేడుకలు జరిపిన వారితో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, జాతీయ బీ.సీ సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.. ఎంపీ బస్తిపాటి నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు పలువురు ప్రజాప్రతినిధులు ఫోన్లో, సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు, మంత్రులు నారా లోకేష్, టీ.జి భరత్ లతో పాటు పలువురు ఎంపీలు, జిల్లాకు చెందిన ఎం.ఎల్.ఏ.లు , నాయకులు ఎంపీ నాగరాజుకు బర్త్డే విషెస్ తెలియజేశారు...



## లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా డాక్టర్ రవి కృష్ణ ఘనవిజయం

### తాడిపత్రిలో ఆదివారం సాయంత్రం జరిగిన ఏడు రెవెన్యూ జిల్లాలతో కూడిన డిస్ట్రిక్ట్ 316 జె 8వ కన్వెన్షన్ లో డాక్టర్ రవి కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

### ఓట్లు వేసిన 149 ప్రతినిధులు డాక్టర్ రవి కృష్ణకు అనుకూలంగా ఓటు వేయడం విశేషం.

### హర్షం వ్యక్తం చేసి అభినందించిన ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ప్రసాద్, సీనియర్ లయన్స్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 1 ( నంది పత్రిక )** అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ అనుబంధంగా ఉన్న లయన్స్ జిల్లా 316 జె తాడిపత్రిలో ఆదివారం నిర్వహించిన కన్వెన్షన్ లో నంద్యాల లయన్స్ క్లబ్ తరపున రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పదవికి పోటీ చేసిన నంద్యాల సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్జి.రవికృష్ణ భారీ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. లయన్స్ క్లబ్ అంతర్జాతీయ ఏరియా లీడర్ సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సదస్సులో కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లా, కడప, అన్నమయ్య, నెల్లూరు జిల్లాలలో ఉన్న 52 క్లబ్బుల నుండి ఓటింగ్ లో పాల్గొన్న 149 మంది డాక్టర్ రవి కృష్ణకు ఏకగ్రీవంగా ఎస్ ఓటు ద్వారా మద్దతు తెలిపి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎన్నుకున్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డాక్టర్ రవి కృష్ణ ఎన్నిక కావడం పట్ల నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ ఆంధ్ర ప్రదేశ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్, డాక్టర్ సహదేవుడు, రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, అధ్యక్షులు సోమేశుల నాగరాజు, సీనియర్ సభ్యులు భవనాసి నాగ మహేష్, శ్రీకాంత్, రవి ప్రకాష్, కశెట్టి చంద్రశేఖర్ , మనోహర్ రెడ్డి, షావలి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాడిపత్రిలో వివిధ జిల్లాల నుండి వచ్చిన లయన్స్ ప్రతినిధులు డాక్టర్ రవి కృష్ణను ఘనంగా సత్కరించారు. రానున్న రెండు సంవత్సరాలు వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పదవి లో, తర్వాత లయన్స్ గవర్నర్ గా ఏడు జిల్లాల పరిధిలో ఉన్న క్లబ్బుల ద్వారా లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని డాక్టర్ రవి కృష్ణ ప్రకటించారు.




## మొండి బకాయిదారుల షాపులు సీజ్ చేయండి

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం

### అవినీతిని సహించను.. బాధితులు ఫిర్యాదు చేయాలి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** నగరంలో ఉన్న మున్సిపల్ షాపుల అద్దె బకాయిలను చెల్లించకుండా ఉన్న దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ విభాగ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.కొంతమంది సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు తన దృష్టికి వస్తుందని, పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పన్ను విధింపు, సవరణ, పేరు మార్పు వంటి సేవలను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని, నిర్దేశిత గడువులోపు దరఖాస్తులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఖాళీ ఉన్న మున్సిపల్ షాపులకు వెంటనే వేలంపాట నిర్వహించాలని, 25 ఏళ్లు పూర్తి అయిన షాపులకు కొత్త జీవో ప్రకారం నిబంధనలకు అనుగుణంగా రెన్యువల్ చేయడానికి లీజుదారుడి నుండి సమ్మతి తీసుకోవాలన్నారు. గడువు తీరిన షాపులపై బకాయిలు ఉంటే నోటీసులు జారీ చేసి కేసులు సైతం పెట్టాలన్నారు. వీలైనంత త్వరగా 80% బకాయిలను రాబట్టాలని స్పష్టం చేశారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలు నగరపాలక సంస్థలో ముఖ్యంగా రెవెన్యూ విభాగంలో పన్ను విధింపు, వియల్‌టి విధింపు, పన్ను సవరణలు, పేరు మార్పు వంటి సేవల కోసం ఎవరైనా నగదు అడుగుతున్నట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 9766 కు లేదా నేరుగా తన (కమిషనర్) నంబర్ 8106228899 కు ఫిర్యాదు చేయాలని కోరారు. అవినీతిని ఏమాత్రం సహించబోమని, ప్రజలు అవినీతి నిర్మూలనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జిదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. జూన్ 01 . (నంది పత్రిక ):**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ నంద్యాల జిల్లా కలెక్టర్ సూచన మేరకు ప్రతి సోమవారం లాగానే పి జి ఆర్ ఎస్ అర్జీదారులకు దాదాపు 400 మందికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఓంకారం కాశి నాయన అన్నసత్రం వారి సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.ప్లాస్టిక్ రహిత నంద్యాల పట్టణంగా తీర్చిదిద్దాలని ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదం తినే అర్జదారులకు నంద్యాల మున్సిపల్ వారు పంపిణీ చేసిన స్టీల్ ప్లేట్లలో ఆహారం పంపిణీ చేశారు.

# గాజులదిన్నె ప్రాజెక్ట్ కింద భూముల కోల్పోయిన గ్రామాల రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలి.

## నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయము ముందు ధర్నా జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ,ఏ.పీ రైతు సంఘం (ఏఐకేఎస్ )

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలోని గాజులదీన్నే ప్రాజెక్ట్ లో ఐరన్ బండ ఏ , గోనెగండ్ల,ఎన్నే కండ్ల, తదితర గ్రామాల రైతుల పొలాలు నీటి ముంపుకుగురవుతున్నాయన,తక్షణమే ఈ గ్రామ రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని,గాజులదిన్నె ప్రాజెక్ట్ 4.5 నుండి 5.5 టీఎంసీల సామర్థ్యానికి పెంచడంతో పనులు చేసిన కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టును ప్రమాదకరంగా మార్చిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఏ.పీ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బాధిత రైతులతో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏ.పీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు హాజరయ్యారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా విభజన అనంతరం కర్నూలు జిల్లాకు మిగిలిన ఏకైక ప్రాజెక్టు గాజుల దీన్నే ప్రాజెక్ట్ ద్వారా 24 వేల ఎకరాలకు పైబడి సాగునీరు, వందల గ్రామాలకు త్రాగునీరు అందించడం జరుగుతుందని అలాంటి ప్రాజెక్ట్ కింద ఉన్న వ్యవసాయం మీద ఆధారపడే గ్రామాలు ఐరన్ బండ,గోనెగండ్ల,ఎన్నేగండ్ల గ్రామాల రైతుల పట్టా భూములు ముంపుకు గురవుతున్నాయి, ప్రతి సంవత్సరం రైతులు వేసిన పంట పొలాల్లోకి ఈ ప్రాజెక్టు నీరు చేరి మొత్తం పంటలన్నీ నాశనం అవుతూ రైతుల పెట్టిన సహా కొట్టుకుపోవడం జరుగుతుందని దీంతో రైతులు వ్యవసాయం మానేసి ఇతర ప్రాంతాలకు వలసలకు వెళుతున్నారని, కాబట్టి గ్రామ రైతులను ఆదుకోవడానికి 2013 భూ సేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో 60 కోట్ల రూపాయలను వెచ్చించి ఈ ప్రాజెక్టును 4.5 టీఎంసీల నుండి 5.5 టీఎంసీల ఎత్తు పెంచడం జరిగిందని, అయితే ఎత్తు పనులు చేస్తున్న సందర్భంగా కాంట్రాక్టు కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకం పనులతో ఎత్తు పెంచడం ద్వారా ప్రాజెక్ట్ ఆనకట్టు కుంగి పోవడంతో ఆనకట్టకు పగుళ్లు ఏర్పడి ప్రాజెక్టు ప్రమాదకరంగా మారిందని,అంతేకాకుండా ప్రాజెక్ట్ సంబంధించి రెండు గేట్లకు రోప్ తాడును ఏర్పాటు చేయకుండా గేట్లను దించడం జరిగిందని వర్షాకాలంలో ప్రాజెక్టు నిండితే గేట్లు ఎత్తడానికి అవకాశం లేకుండా పోయిందని కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి ముంపు గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు గేట్లకు రోప్ తాడు గేట్లను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ముంపు గ్రామాల బాధితులను కలుపుకుని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సునయన ఆడిటోరియంలో ఉన్న కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, కల్లూరు మండల రైతు సంఘం కార్యదర్శి రాముడు,బాధిత రైతులు పాండు,బజారి, రంగారెడ్డి,రహిమాన్, రాముడు, రంగన్న, రవి, చిన్న రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం మెరుగుపడకపోతే చర్యలు తప్పవు

**ఉద్యోగులు విధులను శ్రద్ధతో నిర్వర్తించండి**

**క్షేత్రస్థాయిలో విస్తృతంగా తిరగండి**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** నగరంలో ప్రతి శానిటేషన్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని, మార్పు కనబడకపోతే సంబంధిత శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కార్యదర్శులపై చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తాను ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, లోపాలను సరిచేసుకునేందుకు దిశానిర్దేశం చేస్తుంటే వాటిని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రద్ధతో విధులను నిర్వర్తించాలని, క్షేత్రస్థాయిలో విస్తృతంగా తిరగాలని సూచించారు. తిరిగినప్పుడే సమస్యలు సులువుగా అర్థం అవుతుందన్నారు. ప్రతి వాహనానికి వెళ్ళాల్సిన మార్గాన్ని మ్యాపింగ్ చేయాలని, ఆ విషయాన్ని డ్రైవర్‌కి, పారిశుద్ధ్య సిబ్బందికి, ప్రజలకు స్పష్టం తెలియజేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ రెండు ఖాళీ స్థలాల్లో, పెద్ద డ్రైనేజీ కాలువల్లో, ట్రాన్స్ఫార్మర్ల వద్ద స్వచ్ఛత పనులు చేపట్టాలని ఆదేశించారు. కూడళ్ళు, డివైడర్ల ప్రతిరోజూ తనిఖీ చేయాలన్నారు. ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరం అక్షరాస్యత కార్యక్రమంలో నమోదును పెంచాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూన్ 01(నంది పత్రిక):-** జిల్లాలో అమలవుతున్న జలధార-జలహారతి కార్యక్రమాల పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా, జలవనరుల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార-జలహారతి కార్యక్రమం కింద మంజూరైన ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 2,176 పనులు మంజూరుకాగా, వాటిలో 177 పనులు పూర్తయ్యాయని తెలిపారు. అయితే, మంజూరైన పనులతో పోల్చితే గ్రౌండింగ్ పనుల సంఖ్యలో 60 పనుల వరకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, మంజూరైన పనుల సంఖ్యకు సమానంగా తీసుకురావాలని ఆదేశించారు. అలాగే గ్రౌండింగ్ పూర్తైన పనులను త్వరితగతిన పూర్తి చేసి, పనుల అమలు మరియు పూర్తి స్థాయిల మధ్య సమతుల్యత సాధించాలని సూచించారు.



**అక్షరాస్యం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి** జిల్లాలోని పలు మండలాల్లో అక్షరాస్యం కార్యక్రమం పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యక్రమానికి సంబంధించిన నమోదు ప్రక్రియ మందగమనంలో ఉందని పేర్కొన్నారు. అక్షరాస్యత లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు కార్యక్రమ అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, భూగర్భజల శాఖ డీడీ రఘురామ్, జలవనరుల శాఖ ఎస్ఈ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని పరిష్కరిస్తాం

**- తహసిల్దార్ ఉమారాణి**

**కొత్తపల్లి - నంది పత్రిక :** అధికారుల దృష్టికి వచ్చిన ఏ సమస్యకు చెందిన అర్జీ అయిన వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామని తహాసీల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను పూర్తిగా రూపు మాపేందుకు ప్రతి అధికారి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో భాంగా 3 రైతులు భూమి సర్వేకోసం, 1 రైతు ఆన్లైన్ నందు తన భూమి ప్రభుత్వ భూమిగా ఉందని దానిని పట్టా భూమిగా మార్చాలని, 2 వ్యక్తులనుంచి మరణ దృవీకరణ దృవపత్రాలను మంజూర చేయాలని కోరు ధరఖాస్తు చేసుకొన్నారని తెలిపారు. వాటిని పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులుకు ఆదేశించామన్నారు.

## అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ... జె. బాబు ప్రసాద్.

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** ఎస్పీకి క్యాంపు కార్యాలయంలో కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ... అడిషనల్ ఎస్పీ జె. బాబు ప్రసాద్ కర్నూలు డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జె. బాబు ప్రసాద్ ఇటీవల అదనపు ఎస్పీ గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సోమవారం కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ఐపీఎస్మాట్లాడుతూ. ..అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన జె. బాబు ప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖలో ఆయన సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు.



# యోగాంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి:-

**నంద్యాల బ్యూరో, జూన్ 1(నంది పత్రిక):-** యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రామునాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, శారీరక-మానసిక శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాభ్యాసానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చే లక్ష్యంతో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జూన్ 7 నుంచి 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 11న శ్రీశైలం మహాక్షేత్రంలో, జూన్ 12న మహానంది దేవస్థాన ప్రాంగణంలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జూన్ 13న జిల్లాలోని యోగా అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. గతంలో జాతీయ యోగ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో 532 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఆ మాస్టర్ ట్రైనర్ల ద్వారా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వగా, వారు ప్రజలకు యోగా శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది కూడా మరింత విస్తృత స్థాయిలో ట్రైనర్లను గుర్తించి శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్రజలను పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత ఏడాది నెల రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఈసారి జూన్ 7 నుంచి జూన్ 21 వరకు 15 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం, వార్డులో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, శిక్షణ పొందిన సచివాలయ ఉద్యోగులు, పీఈటీలు, ప్రైవేట్ ట్రైనర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం వారు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి ప్రజలకు యోగా నేర్పించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి శాఖ ప్రజలను సమీకరించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వివరాలను సచివాలయ లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. యోగాభ్యాసం నిర్వహించే ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని ఆన్‌లైన్ మ్యాపింగ్ చేయాలని, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు తదితర అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకలను ఘనంగా నిర్వహించి, ప్రజల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.




# లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా డాక్టర్ రవి కృష్ణ ఘనవిజయం

**తాడిపత్రి . జూన్ 01 . (నంది పత్రిక ):**అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ అనుబంధంగా ఉన్న లయన్స్ జిల్లా 316 జె తాడిపత్రిలో ఆదివారం నిర్వహించిన కన్వెన్షన్ లో నంద్యాల లయన్స్ క్లబ్ తరపున రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పదవికి పోటీ చేసిన నంద్యాల సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్జి.రవికృష్ణ భారీ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.లయన్స్ క్లబ్ అంతర్జాతీయ ఏరియా లీడర్ సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సదస్సులో కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లా, కడప, అన్నమయ్య, నెల్లూరు జిల్లాలలో ఉన్న 52 క్లబ్బుల నుండి ఓటింగ్ లో పాల్గొన్న 149 మంది డాక్టర్ రవి కృష్ణకు ఏకగ్రీవంగా ఎస్ ఓటు ద్వారా మద్దతు తెలిపి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎన్నుకున్నారు.లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డాక్టర్ రవి కృష్ణ ఎన్నిక కావడం పట్ల నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ ఆంధ్ర ప్రదేశ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్, డాక్టర్ సహదేవుడు, రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, అధ్యక్షులు సోమేశుల నాగరాజు, సీనియర్ సభ్యులు భవనాసి నాగ మహేష్, శ్రీకాంత్, రవి ప్రకాష్, కశెట్టి చంద్రశేఖర్ , మనోహర్ రెడ్డి, షావలి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాడిపత్రిలో వివిధ జిల్లాల నుండి వచ్చిన లయన్స్ ప్రతినిధులు డాక్టర్ రవి కృష్ణను ఘనంగా సత్కరించారు.రానున్న రెండు సంవత్సరాలు వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పదవి లో, తర్వాత లయన్స్ గవర్నర్ గా ఏడు జిల్లాల పరిధిలో ఉన్న క్లబ్బుల ద్వారా లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని డాక్టర్ రవి కృష్ణ ప్రకటించారు.




## పవన్ ను ఎంత అణచివేస్తే అంత పైకిలేస్తాడు: నాగబాబు

జనసేన పార్టీ ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ కొణిదెల నాగబాబు తన తమ్ముడు, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఆసక్తికరమైన, భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నాగబాబు తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, "అదృష్టం అందరినీ వరించదు. కొందరు నిరంతరం శ్రమించి, వైఫల్యాలను చవిచూసి, వాటి నుంచే మళ్లీ పైకి లేచి విజయాన్ని సాధిస్తారు. అలాంటి విజయం సాధారణమైనది కాదు... అది ఒక చరిత్ర అవుతుంది. పవన్ కల్యాణ్ కథ అదే" అని పేర్కొన్నారు. "అధికార పక్షం లేదా ప్రత్యర్థులు ఆయన్ను అణచివేయాలని ప్రయత్నించినప్పుడు, అది ఆయనకు అతిపెద్ద విజయంగా మారుతుంది. ప్రస్తుతం జరుగుతున్నది కూడా ఇదే" అని నాగబాబు వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిళ్లను, సవాళ్లను పవన్ కల్యాణ్ తన విజయానికి సోపానాలుగా మార్చుకుంటారనే విశ్వాసాన్ని నాగబాబు వ్యక్తం చేశారు. తమ్ముడి రాజకీయ ప్రస్థానంపై ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి.రేపు (జూన్ 2) పవన్ సభకు హైదరాబాదులో అనుమతి నిరాకరణ ఎదురైన నేపథ్యంలో నాగబాబు తాజా పోస్టు ప్రాధాన్యత సంతరించుకుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను సకాలంలో అప్‌డేట్ చేయాలి

**జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**

**ప్రజా సంతృప్తి స్థాయిని మరింత పెంచాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జూన్ 01(నంది పత్రిక):–** జిల్లా అభివృద్ధి సూచికలను మెరుగుపరచడంలో భాగంగా ప్రతి శాఖ తమకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ వివరాలను సకాలంలో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పనితీరును అంచనా వేసే కీలక సూచికలైన కేపీఐ ల వివరాలను ఈ నెల 5వ తేదీలోగా తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, ఆర్థికాభివృద్ధి సూచికల్లో మరింత పురోగతి సాధించేందుకు వ్యవసాయ, పరిశ్రమలు, పశుసంవర్ధక శాఖలు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సంబంధిత వివరాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా పరిశీలించి అప్‌లోడ్ చేయాలని, క్రింది స్థాయి సిబ్బందిపై పూర్తిగా ఆధారపడకూడదని స్పష్టం చేశారు.

**జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**

జనగణన పనులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న 2026 జనగణన గణాంకాల ప్రకారం, 2011 జనాభా లెక్కలతో పోలిస్తే జిల్లాలోని 215 గ్రామాల్లో తక్కువ జనాభా నమోదైనట్లు వెల్లడించారు. ముఖ్యంగా దొర్నిపాడు, ఉయ్యాలవాడ, గోస్పాడు, బండి ఆత్మకూరు, పగిడ్యాల, నందికొట్కూరు, మిడ్తూరు, జూపాడుబంగ్లా, బేతంచర్ల, పాణ్యం, డోన్, సంజామల, కోవెలకుంట్ల, రుద్రవరం మండలాలతో పాటు బనగానపల్లె మండలంలో కూడా జనాభా నమోదు శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ అంశంపై పునఃపరిశీలన చేపట్టేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు వెల్లడించారు.




**ప్రజా సంతృప్తి స్థాయిని పెంచాలి** ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల దృక్పథం ఏర్పడేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో 71.20 శాతంగా ఉన్న జిల్లా పాజిటివ్ పర్సెప్షన్... ప్రస్తుతం 69.52 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్కువ పురోగతి నమోదు చేసిన శాఖలు, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 89 శాతం పురోగతి నమోదైందని, దానిని 90 శాతానికి పైగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 8 వేల మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు కాగా, ఇంకా మిగిలిన వెయ్యి మంది చిన్నారులను కూడా కేంద్రాల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేయాలి** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించాలనే లక్ష్యంతో "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఈ వేదిక ద్వారా 1,058 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు తమ మొబైల్ ఫోన్ ద్వారానే ప్రభుత్వ సేవలను పొందే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

## పీజీ సెట్ లో షేక్ షకీరా రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు

**స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థిని..**



**నంది పత్రిక ఆత్మకూరు...** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఉర్దూ విద్యార్థిని షేక్ షకీరా ఇటీవల వెలువడిన ఏపీ పీజీ సెట్ ఉర్దూ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఘనత దక్కిందని కళాశాల ప్రిన్సిపల్ గోపిశెట్టి వసుంధర తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఏపీ పీజీ సెట్ ఉర్దూ ఈ భాగంలో మొదటి ర్యాంకు సాధించిన షేక్ షకీరాను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇటీవల వెలువడిన ఏపీ పీజీ సెట్ ఉర్దూ విభాగంలో మా కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు ఆ విద్యార్థిని మొదటి నుంచి కూడా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగారన్నారు అలాగే ఆ విద్యార్థిని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సాయి ప్రణీత్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పెరిగిన ఎరువుల ధరను తగ్గించాలి.

**కల్తీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలి.**



**నంద్యాల ప్రతినిధి. జూన్ 01 . (నంది పత్రిక ):** రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెరిగిన ఎరువుల ధరలను తగ్గించి. 90 శాతం సబ్సిడీ ద్వారా నాణ్యమైన అన్ని రకాల విత్తనాలను అందించాలని జిల్లా కలెక్టర్ కుమారి గనియా కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె భాస్కర్ జిల్లా రైతు సంఘం కార్యవర్గ సభ్యులు పి బాల నరసింహులు రామకృష్ణ రమణయ్య డి మౌలాలి పాల్గొన్నారు.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కాబట్టి ప్రభుత్వం సబ్సిడీతో ముందస్తుగానే రైతులకు, కౌలు రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు 90% సబ్సిడీ ద్వారా ఇవ్వాలి. నాణ్యతలేని విత్తనాలు, నాణ్యతలేని ఎరువులు, పురుగు మందులు అరికట్టాలి.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయ భూములు ఉన్న రైతులందరికీ సాగునీరు అందించాలి.ఈ కార్యక్రమములో రైతు సంఘం నాయకుడు నాగ నరసింహులు వెంకటరమణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ



**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం ఆపరేషన్ క్లీన్ స్వీప్**

**తిరుపతి ఎం.ఎల్. ఎ ఆరని శ్రీనివాసులు**

**తిరుపతి, బ్యూరో చీఫ్ జూన్ 1నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ఉదయం స్థానిక తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్.ఎస్. నగర్ 22వ డివిజన్‌లో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు తిరుపతి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి లతో కలసి సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ఒక నెలపాటు నాలుగు బృందాల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిమిత ప్రాంతాలను ఎంపిక చేసి ఇంటెన్సివ్ మోడ్‌లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం చేయడం ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యం అని వివరించారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో సుమారు 25 కిలోమీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్స్, 65 కిలోమీటర్లకు పైగా ప్రధాన కాలువలు ఉన్నాయని, వీటిలో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు.డ్రైనేజీలు మూసుకుపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అలాగే దుర్వాసనలు, కాలనీల్లోకి నీరు చేరడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తాయని చెప్పారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీలను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు అవసరమైన మరమ్మతులు కూడా చేపడుతున్నామని వెల్లడించారు.గత వారం ఒక బృందం ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించగా, రాబోయే రెండు వారాల్లో మిగిలిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పనులు కొనసాగుతాయని తెలిపారు. అయితే పరిశుభ్రత కార్యక్రమం కేవలం కార్పొరేషన్ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, చెత్త వర్గీకరణను 100 శాతం అమలు చేయాలని కోరారు. చెత్తను వేరు చేయకుండా ఇస్తే తిరిగి భారీ చెత్త కుప్పలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. గత రెండు సంవత్సరాల్లో అన్ని మున్సిపాలిటీల పరిధిలోని లెగసీ డంపులను తొలగించామని, ఆ విజయాన్ని కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గత ఏడాది తిరుపతి కార్పొరేషన్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డును సాధించిందని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమిష్టి కృషి వల్లే ఈ గౌరవం లభించిందని, ఈ ఏడాది కూడా ఉత్తమ స్థానాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ సుమారు రెండు లక్షల మంది ఫ్లోటింగ్ జనాభా తిరుపతికి వస్తున్నప్పటికీ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. శ్రీవారి పాదాల చెంత ఉన్న తిరుపతిని దేశంలోనే ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు సహకరించడం అభినందనీయమన్నారు. స్థానిక శాశనసభ్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరంలోని మురుగు కాలువలు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల ప్రక్షాళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక కాలనీ వాసులతో కలిసి నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం మొదటి వారంలో లక్ష్మీపురం జంక్షన్ చేపల మార్కెట్ పరిసరాల్లో నిర్వహించామని, రెండో వారంలో నగరంలోని కాలువలు, నాలాలు, చెత్తతో బ్లాక్ అయిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత చర్యలు చేపడుతున్నామని చెప్పారు. వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా, కాలుష్యం వ్యాపించకుండా స్టార్మ్ వాటర్ డ్రైన్లలో పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొని నగర వ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. నెల రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి వారం ఒక రోజు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములై నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సరాశివం, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు, కార్మికులు ఎన్ సి సి విద్యార్థులు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ.



**నందికొట్కూరు జూన్ 1(నంది పత్రిక )** రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో సోమవారం నందికొట్కూరు పట్టణంలో అర్బన్ పోలీస్ సర్కిల్ కార్యాలయం నందు సీఐ అశోక్ కుమార్ చేతుల మీదుగా జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు ప్రధాన ధ్యేయమని తరాల హక్కులను పరిరక్షించేందుకు పత్రికా స్వేచ్ఛ చోదక శక్తిగా నడుం బిగించేందుకు అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. పత్రికా స్వేచ్ఛ లోపించిన ప్రజాస్వామ్యం అసంపూర్ణమని, కలం గళానికి స్వేచ్ఛ ఉన్నప్పుడే అది నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు ఉంచగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నగేష్, జయరాజు, గోపి, సురేష్, నాగరాజు, ఖలీల్, స్వామన్న, నాగరాజు, హరి, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కృత్రిమ చేతుల అమరిక క్యాంపును అర్హులైన విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**బీమవరం బ్యూరో చీఫ్ జూన్ 1 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు మెగా కృత్రిమ చేతుల అమరిక శిబిరం సమాచారం గోడపత్రికను సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సాధికారతకు, వారి స్వావలంబన పెంపుకు ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ ఇంటర్నేషనల్ మరియు ఎల్ఎన్-4 హ్యాండ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 2, 2026న గుంటూరులో మెగాకృత్రిమ చేతుల అమరిక శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ మెగా క్యాంపులో చేతులు కోల్పోయిన అర్హులైన దివ్యాంగులకు సుమారు రూ.30,000 విలువైన అత్యాధునిక కృత్రిమ చేతులను పూర్తిగా ఉచితంగా అమర్చనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన అర్హులు ముందుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎల్ఎన్-4 హ్యాండ్స్ ద్వారా అందించబడే ఈ కృత్రిమ చేతులతో వ్రాయడం, పెయింటింగ్ చేయడం, తినడం, తాగడం వంటి రోజువారీ పనులతో పాటు సుమారు 4 కిలోల బరువును కూడా ఎత్తగల సామర్థ్యం ఉంటుందని తెలిపారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దివ్యాంగులు మరింత ఆత్మవిశ్వాసంతో స్వతంత్ర జీవనం గడపడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల సామర్థ్యాలను పెంపొందించి, వారి జీవితాల్లో నూతన వెలుగులు పునరుద్ధరించేందుకు పశ్చిమ గోదావరి జిల్లా రెడ్ క్రాస్ మానవతా దృక్పథంతో ఈ సేవలను అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్ మరియు మరిన్ని వివరాల కోసం రెడ్ క్రాస్ భీమవరం కార్యాలయాన్ని లేదా మొబైల్ నంబర్ 79016 94488ను సంప్రదించాలని సూచించారు. గోడపత్రిక ఆవిష్కరణలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బద్రిరాజు, వైస్ చైర్మన్ వి.కనకరాజు, కోశాధికారి కె.వి తిరుపతి రాజు, తదితరులు పాల్గొన్నారు. .




## నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి : పి.డి.ఎస్.యు



**నందికొట్కూరు జూన్ 1(నంది పత్రిక )** నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాసులు కు ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కే .ఆది మాట్లాడుతూ విద్యార్థులకు సెలవులు ఇచ్చిన టీచర్లకు సెలవులు ఇవ్వకుండా అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ టీచర్లను విద్యాసంస్థలు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని వారన్నారు, టీచర్లకు అడ్మిషన్ టార్గెట్ ఇచ్చి మీరు కచ్చితంగా అడ్మిషన్స్ చేయాల్సిందే తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని అలా చేయడం సరి కాదని వారు హెచ్చరించారు. అలాగే అడ్మిషన్ చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యాసంస్థల మొదలు కాకముందే బుక్స్ ఫీజులని యూనిఫామ్ ఫీజులని తల్లిదండ్రులను ఫీజుల పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు.వెంటనే జిల్లా ఉన్నతాధికారులు ఆ విద్యాసంస్థ పై చర్యలు తీసుకొని విద్యార్థి తల్లిదండ్రులకు ప్రైవేటు టీచర్లకు న్యాయం చేయాలని వారు కోరారు. లేని పక్షంలో విద్యాసంస్థ ముందే ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ సహాయకార్యదర్శి శ్యాం నాయక్ ఉపాధ్యక్షుడు అజయ్, జగన్ తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు రాజకీయ పార్టీలు సహకరించాలి

**అర్హత కలిగిన పౌరునికి ఓటు హక్కు కలిగి ఉండాలి**

**జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి**




**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని జిల్లా లో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టడానికి రాజకీయ పార్టీలు సహకరించాలి అని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అమలు చేయడానికి అన్ని పార్టీల వారు సహకరించాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. మరణించిన, శాశ్వతంగా మారిన, నకిలీ మరియు పౌరులు కాని ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా, అర్హులైన పౌరులు వదిలివేయబడకుండా చూసుకోవడం ఓటర్ల జాబితాలు ఖచ్చితమైనవని తయారు చేసుకోవడం స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, విధానాలు, కాలపట్టికలు, కార్యాచరణపై రాజకీయ పార్టీల ప్రతినిధుల కు పూర్తి అవగాహన కల్పించారు . ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశాలు నిర్వహించారని తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారం ముద్రణ, బీఎల్ఓ కిట్ల పంపిణీ ఈ-రోల్ ఫ్రీజ్ పూర్తయిన వెంటనే ఎన్యూమరేషన్ ఫార్మలను ఇంటింటికి ఇచ్చి తిరిగి వారి నుండి పూర్తిచేసినది తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ పని పూర్తి చేయడానికి బిఎల్వోలు అవసరమైతే మూడుసార్లు ఇంటికి వస్తారని తెలిపారు. ఓటరు తన ఓటు హక్కును ఎక్కడ నుండి వినియోగించుకోవాలి అన్న స్వేచ్ఛను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఓటరు అధికారికంగా తన దగ్గర ఉన్న 12 గుర్తింపు కార్డులకు సంబంధించి ఒక పత్రం ను సెల్ఫ్ అటే స్టేషన్ చేసి ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. 1987 లో జన్మించిన వారు ఒక కేటగిరి గా ,1987 నుండి 2004 వరకు రెండవ కేటగిరి గా, 2004 తర్వాత జన్మించిన వారు మూడవ కేటగిరీగా పరిగణించి అందుకు సంబంధించిన పత్రాలను అందజేయవలసి ఉంటుందని తెలిపారు. స్థానికంగా లేనివారి ఓటు హక్కును అన్ని విధాల పరీక్షించుకొని తొలగించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలియజేశారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని వారి వివరాలు అందజేయాలని వారికి పార్టీ తరపున గుర్తింపు కార్డు ఉండాలని బిఎల్ఎ మరియు బిఎల్ఓ లు ఇద్దరు సమన్వయంతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని అందుకు పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యాచరణ షెడ్యూల్ క్రింది విధంగా ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ప్రిపరేషన్, ట్రైనింగ్, ప్రింటింగ్ తదితర కార్యక్రమాలు జూన్ 5వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేపట్టే "హౌస్ టు హౌస్ వెరిఫికేషన్" కార్యక్రమం జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ జూలై 14న పూర్తి చేయనున్నట్లు తెలిపారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ స్వీకరణ జరుగుతుందని, వాటి పరిష్కార ప్రక్రియ జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 22న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం చేపట్టటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ తెలియజేశారు.రాజకీయ పార్టీ ప్రతినిధుల అనుమానాలను జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ నివృత్తి చేశారు.ఈ సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, భారతీయ జనతా పార్టీ తరఫున నాగరాజు , సాయి ప్రదీప్ , మాలతి , రామాంజనేయులు , జనసేన పార్టీ తరఫున మంజునాథ్ , తెలుగుదేశం పార్టీ తరఫున మధుబాబు నాయుడు , ఎల్.వి.ప్రసాద్ , రాజశేఖర్ రెడ్డి , వైఎస్ఆర్ సి పి తరఫున షరీఫ్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున బజార్అన్న , బహుజన సమాజ్ పార్టీ తరఫున నాగరాజు , అరుణ్ కుమార్ ఎలక్షన్స్ సెల్ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## రజకుల పై దాడులు ఆపండి ; సుబ్రహ్మణ్యం అఖిలభారత రజక సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**సిరివెళ్ల(నంది పత్రిక) :** నిన్నటి దినం 30. 5 .2026 సంవత్సరం పామూరు మండలం గుంటుపల్లి గ్రామంలో రోడ్డుపై కూల్ డ్రింక్స్ షాప్ వద్ద మజ్జిగ తాగుతున్న ఒక రజక కులానికి చెందిన శివ సన్నాఫ్ కోటయ్య అనే నాయకునిపై బీసీ కమ్యూనిటీకి చెందిన ఒక వ్యక్తి కులముతో దూషించి టెంకాయలు కొట్టే కత్తితో భయంకరంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచడం చాలా అవమానవీయమైన హేయమైన క్రూరమైన చర్యగా భావిస్తూ ఆ దుర్మార్గమైన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం రజకులు అతి బలహీనమైనటువంటి వర్గానికి చెందినటువంటి వారిని వీళ్ళని కొట్టిన తిట్టిన చివరకు చంపిన మమ్మలను ఏమి చేయలేరని ఒక దురహంకారంతో అగ్రవర్ణాల వారు రాజకీయ పలుకుబడితో కొందరు బిసి వర్గాలకు చెందిన వారు మారణ ఆయుధాలతో దాడి చేసి గాయపరుస్తూ చివరకు చంపుతూ తమ పైశాచిక స్వభావాన్ని ప్రదర్శిస్తున్నారు స్వతంత్ర భారత దేశంలో అత్యంత హింసకు దౌర్జన్యానికి గురవుతున్న జాతి ఏదైనా ఉంది అంటే అది మా రజక జాతి మాత్రమే ఈ సందర్భంగా నేను ఆ దౌర్జన్య కారును హెచ్చరిస్తున్నాను నీతి నిజాయితీగా న్యాయంగా సమాజానికి ఎంతో సేవ చేస్తూ బ్రతుకుతున్న రజకులపై దాడులు ఆపకపోతే న్యాయబద్ధంగా రాజ్యాంగబద్ధంగా మీ దాడులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అఖిలభారత రజక సంఘం హెచ్చరిస్తున్నాం ఈ సందర్భంగా మా రజక జాతికి చెందిన జీవనం అత్యంత హేయంగా దాడి చేసి ప్రాణహానికి గురిచేసిన వారిపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకుని గాయపడిన ఆ వ్యక్తికి తగు న్యాయం చేయవలసినదిగా ప్రభుత్వానికి పోలీస్ శాఖ వారికి మనవి చేస్తున్నాము దాడి చేసిన వ్యక్తిని త్వరలో అరెస్టు చేసి తగిన న్యాయం చేస్తారని నమ్ముతున్నాము. ఈ కార్యక్రమంలో శివ, నాగేష్, నాగరాజు, సుబ్బరాయుడు, రమణ లక్ష్మన్న, మదిలేటి తదితర రజక సోదరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పై వైసీపీ ఫేక్ ప్రచారం

**పాలకవీటి విజయకుమార్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో..** వైసీపీ పార్టీ అధినేత మాజీ సీఎం జగన్ 5 సంవత్సరాల పాలనలో రాష్ట్ర యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తీవ్రంగా గొడ్డలివేటు వేశారని పాలకవీటి విజయకుమార్ అన్నారు రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటూ మరోవైపు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సాగకుండా కోర్టుల్లో కేసులు వేయిస్తూ నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుటున్నారని మండిపడ్డారు ఈ అడ్డంకులన్నింటిని అధిగమించి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటే,వారిలో తీవ్ర భయాందోళనలను రేకెత్తించేలా జగన్ అండ్ కో పనిగట్టుకుని విష ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు కుట్రలు పన్నడం నిరుద్యోగులను పక్కదారి పట్టించడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని, యువత భవితను నిర్వీర్యం చేసే ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే డీఎస్సీ నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, డీఎస్సీ ఉద్యోగాలపై వైసిపి తప్పుడు ప్రచారాలను చేస్తే వైసిపి పార్టీకి ప్రజలు రానున్న స్థానిక ఎలక్షన్లో గుణపాఠం చెప్తారని అన్నారు.

## ధగా డీఎస్సి పై నిరసనకు బనగానపల్లె నుండి భారీగా తరలిన వైసీపీ శ్రేణులు



**బనగానపల్లె జూన్ 1నందిపత్రిక** ధగా డీఎస్సీ కి వ్యతిరేకంగా జిల్లా కేంద్రం నంద్యాలలో చేపట్టే ర్యాలీకి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో భారీఎత్తున నంద్యాల కు తరలివెళ్లిన బనగానపల్లె నియోజకవర్గం వైఎస్సార్సీపీ శ్రేణులు ధగా డీఎస్సీ కి వ్యతిరేకంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు వెళ్లారు.

## యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ



**బనగానపల్లె జూన్ 1నందిపత్రిక** యాగంటి ఉమహేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమము లో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన డిఎస్ఎఫ్ నాయకులు.**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో టీచర్లతో పని చేపించిన ఆదోని నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి మేడం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో కార్పొరేట్ నారాయణ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ సెలవు దినాల్లో కూడా అడ్మిషన్ల పేరుతో క్యాంపెయిన్ టీచర్లతో పని చేయించుకోవడం అలాగే ఎలాంటి సర్టిఫికెట్స్ లేకుండా ఆధార్ కార్డ్ తో అడ్మిషన్లు చేయించుకుంటూ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్,బూట్లు, మరియు అనేక రకాలుగా టెక్నో కోర్సులు మరియు ఒలంపియాడ్ పేర్లతో. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అధిక ఫీజులు ను దోపిడి చేస్తూ వసూలు చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలో నారాయణ పాఠశాలలో ఎక్కడో ర్యాంకులు సాధిస్తే మా పాఠశాలకు ఇంత ర్యాంక్ వచ్చిందని ఆదోని పట్టణంలో నారాయణ పాఠశాల టీచర్లతో పాంప్లెట్లు పంచుతూ ప్రచారాలు చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. అలాగే ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా ఫీజులు పట్టిక కూడా లేకుండా ర్యాంకుల పేరుతో ప్రచారం చేసుకుంటూ విద్య అంటే అంగట్లో సరుకుగా మార్చడం జరిగింది. విద్యహక్కు చట్టాన్ని నీరు కారుస్తున్నటువంటి నారాయణ పాఠశాలపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డి ఎస్ ఎఫ్)విద్యార్థి సంఘంగా ఉన్నత విద్యాశాఖ అధికారులను కోరుతున్నాము.లేని ఎడల నారాయణ పాఠశాల ముందు విద్యాశాఖ కార్యాలయాలు ముందు దశల వారి కార్యక్రమాలకు సిద్ధమవుతాం అని, తెలియజేస్తున్నాము.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం.

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఆదోని నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఉమాపతి నాయుడు తెలిపారు.సోమవారం అరెకల్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసాము. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు.ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి నాయుడు, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, రంగన్న, జిందే శంకర్ మండల అధ్యక్షుడు శివప్ప, కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ రంగన్న, లక్ష్మన్న, బీమా, నాగరాజ్, సీనా తదితరులు పాల్గొన్నారు.



## ముదిగేడులో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లు పంఫిణి చేసిన మంత్రి



**సంజామల జూన్ 1నందిపత్రిక** మసంజామల మండల పరిధిలోని ముదిగేడు గ్రామంలో సోమవారం ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను మంత్రి బీసి జనార్దన్ రెడ్డి పింఛన్ దారులకు పంఫిణి చేశారు. ముదిగేడు గ్రామంలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి, వారి యోగ - క్షేమాలు అడిగి తెలుసుకుని.. ఇంటి వద్దే అవ్వాతాతలకు పింఛన్లు అందజేశారు.కార్యక్రమం లో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన ఆయనకు స్థానిక మండల టిడిపి నాయకులు మద్దిలేటి రెడ్డి ఇతర నాయకులు మంత్రికీ ఘన స్వాగతం పలికారు .పింఛన్ల పంపిణీ సందర్భంగా స్థానికంగా ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పనితీరు వంటి అంశాలపై నేరుగా ప్రజల అభిప్రాయాలను అడిగి తెసుకున్నారు.అనంతరం ముదిగేడు గ్రామంలో రూ. 30 లక్షల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 10 లక్షలతో బస్టాండ్ నుంచి రహదారి మరియు ఇతర వీధుల్లో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డులను,గ్రామంలో రూ. 20 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్ నుండి నిర్మించిన డ్రైనేజీ తో కూడిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు.

## తెలంగాణ ఉద్యమంలో సిపిఐది కీలకపాత్ర

**కేసముద్రం, జూన్ 01(నంది పత్రిక):**మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సిపిఐ మండల నాయకుడు మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి, సిపిఐ నాయకత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడమే కాకుండా, 4500 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. 2000 సంవత్సరం వరంగల్ లో జరిగిన సిపిఐ బహిరంగ సభలో తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని సిపిఐ డిక్లరేషన్ చేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఢిల్లీ నుంచి గల్లి వరకు ఒకే మాట ఒకే బాటగా సిపిఐ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముందు బాగానా నిలబడి అనేక ఉద్యమాలు, అనేక కేసులను ఎదుర్కొన్నదన్నారు. జాతీయ స్థాయిలో మొట్టమొదటి సారిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని సిపిఐ తీర్మానం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలైనా నేటికీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ఎన్నికల హామీలో భాగమైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఉద్యమంలో అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన జిల్లా కలెక్టర్, తిరుపతి ఎమ్మెల్యే

**తిరుపతి, బ్యూరో చీఫ్ జూన్ 1నంది పత్రిక** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని ముత్యాలరెడ్డి పల్లిలో గల దుర్గా నగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., సామాజిక భద్రత కల్పించే ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క జిల్లాకే నెలకు సుమారు రూ.120 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలలో ఒకటని పేర్కొన్నారు.జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి



పెన్షన్ సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచినట్లు తెలిపారు.తిరుపతి నియోజకవర్గంలో 18,303 మంది లబ్ధిదారులకు వివిధ కేటగిరీల కింద ప్రతి నెలా రూ.8 కోట్ల 19 లక్షల మేర పెన్షన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమమని అన్నారు.లబ్ధిదారులందరూ ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అదనపు ఖర్చులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నటకారంగాన్ని కాపాడుకుందాం కళమ్మ తల్లికి జీవం పోద్దాం..

## అదోనిలో ఘనంగా తెలుగు రంగస్థలం నాటక పోటీలు

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** కర్నూలు జిల్లా ఆదోని టీజీవి కళా కేంద్రంలో జాతీయస్థాయి తెలుగు రంగస్థలం నాటక పోటీలు ఘనంగా రెండు రోజులు పాటు జరిగాయని రెండు రాష్ట్రాల నుండి ఎంతోమంది రంగస్థల కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు పాల్గొన్నారని, లలితకళ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి నల్లారెడ్డి, కార్యదర్శి చిట్టిబాబు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుండి ఎన్నో నాటకాలు నేర్పి సమాజంలో నైతిక విలువలు పెంపొందించిన బండి గౌడ్, శివరాములు, నరసింహులు మహేష్, హానిమేషప్ప స్వామి, అడవిరాముడు, మొదలగువారు, సంగీత పరంగా ఎంతో సహకరించారని ఎంతోమంది కళాకారులను రప్పించారని వారి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ పోటీల్లో రామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణతులాభారం, గయో పాఖ్యానం, సత్యహరిచంద్ర, మాయసభ దుర్యోదన,చింతామణి నాటకంలో బిల్వమంగలడు, భవాని శంకరుడు, చింతామణి రాధ,సిద్ధయ్య, పడకసీన్లు, ఇలా ఎన్నో పాత్రలు పేక్షకులను ఆకట్టుకున్నాయని, రంగస్థల కళాకారులందరిని వారి ప్రతిభను గుర్తించి శ్రీ లలిత కళా సేవా సంస్థ వారు శాలువా ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు, కార్యదర్శి ములుగుందం చిట్టిబాబు మాట్లాడుతూ ముఖ్యంగా నాడు హరికథలు, బుర్రకథలు, తోలు బొమ్మలాటలు, ఇలాంటి నాటకాల ద్వారా సమాజంలో నైతిక విలువలు ఉండేవని ప్రస్తుత సినిమాలు, టివి సీరియల్స్, సెల్ ఫోన్ ప్రభావల వల్ల నైతిక విలువలు నశించి పోయాయని, సమాజంలో అన్నదమ్ముల ఐక్యత, భార్యాభర్తల అన్యోన్యత, తల్లి కూతుర్ల తండ్రి కొడుకుల అనురాగం, ఇలా ఎన్నో నైతిక విలువలు సమాజంలో ఒకప్పుడు ఉండేవని ఎవరికి వారే యమునా తీరే అనే రీతిలో నేటి సమాజం కొనసాగుతుందని మరల మంచి సమాజ నిర్మాణం జరగాలన్న ఇలాంటి నాటకాలను ప్రోత్సహించాల్సిన అవసరం బాధ్యత అటు ప్రభుత్వానికి ఇటు కళాకారులకు, కళాభిమానులకు,కళాపోషకులకు, ప్రజలకు ఎంతైనా ఉందని తెలిపారు, ముఖ్యంగా ఇలాంటి నాటకాలు జరగాలన్న ప్రభుత్వం వారు కొంత ఆర్థిక సహాయాన్ని చేయాలని, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెన్షన్స్ సౌకర్యాలు కలిగించాలని, ఇళ్ల వసతి ఏర్పాటు చేయాలని కళాకారులు తెలియజేశారు, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు నల్లారెడ్డి చిట్టిబాబులను కళాకారులు కళాభిమానులు కళాపోషకులు ఘనంగా సత్కరించారు.





# ఐపీఎల్ విజయోత్సవాల పేరుతో ఆస్తుల ధ్వంసం...

## సీసీ కెమెరాల ఆధారంగా 18 మంది గుర్తింపు, అరెస్టు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం సహించం

## కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్.



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కోర్టు వరకు నడిరోడ్డుపై తీసుకెళ్లిన పోలీసులు ఐపీఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు విజయం సాధించిన నేపథ్యంలో నిర్వహించిన విజయోత్సవాల సందర్భంగా కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులతో పాటు బస్సుల అద్దాలు ధ్వంసం చేసి నష్టం కలిగించిన ఘటనపై కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజీలు, సోషల్ మీడియా వీడియోలు మరియు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించి ఘటనలో పాల్గొన్న 18 మంది వ్యక్తులను గుర్తించి అరెస్టు చేశారు. కోర్టుకు తరలించారు.ప్రజా ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసానికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు.విజయోత్సవాలు, పండుగలు, ఇతర వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జూన్ 7 నుంచి 14 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు

## ప్రతిష్టాత్మకంగా జూన్ 21న యోగాంధ్రప2026

## వెయ్యి మందితో జిల్లా కేంద్రంలో భారీ యోగా ఈవెంట్స్

## జిల్లాలోని రెండు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో జూన్ 13, 14 తేదీలలో

## "అథ్లెటిక్స్ & స్పోర్ట్స్ గ్రూప్స్" థీమ్‌తో ప్రత్యేక యోగా కార్యక్రమాలు



**భీమవరం:బ్యూరో చీఫ్ జూన్1నంది పత్రిక** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో యోగాంధ్ర–2026 కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో యోగాంధ్ర–2026 నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 7వ తేదీ నుంచి 14 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రతి వర్గానికీ యోగాను చేరువచేయాలని సూచించారు. జూన్ 21న జిల్లా కేంద్రంలో వెయ్యి మందితో భారీ యోగా ఈవెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని రెండు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక యోగా సెషన్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా "అథ్లెటిక్స్ అండ్ స్పోర్ట్స్ గ్రూప్స్" థీమ్‌తో ప్రత్యేక యోగా ఈవెంట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 13న నరసాపురం వలందర్ రేవు ప్రాంగణంలో, జూన్ 14న వాసవి పెనుగొండలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో 500 మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న యోగా ట్రైనర్లతో పాటు మరింత మందిని శిక్షణ ఇచ్చి యోగా శిక్షకులుగా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలను పార్కులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు మరియు జిల్లాలకు రాష్ట్ర స్థాయి వరకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు, యువత, విద్యార్థులు, క్రీడాకారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పర్యాటక, క్రీడా, విద్యాశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత యువతకు క్రికెట్ కిట్లు పంఫిణి



**బనగానపల్లె జూన్ 1నందిపత్రిక** సాధారణ ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు మంత్రి సతీమణి బీసి ఇందిరమ్మ బీసీజెర్ ట్రస్ట్ తరపున క్రాడాసక్తి గల యువకులకు క్రికెట్ లను అందజేశారు సోమవారం బనగానపల్లె నియోజకవర్గ వివిధ గ్రామాలకు చెందిన 14 క్రికెట్ జట్లకు ఉచితంగా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.

# ఉచిత గుండె వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

## - గుండె వైద్య నిపుణులు డాక్టర్ అరుణ కురుకుంద



**కొత్తపల్లి నంది పత్రిక:** మండలం పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో కిమ్స్ హాస్పిటల్ కర్నూలు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నేడు మంగళవారం నిర్వహించే ఉచిత గుండె వైద్య శిబిరం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుండె వైద్య నిపుణులు డాక్టర్ అరుణ కురుకుంద తెలిపారు. ఆమె సోమవారం మాట్లాడుతూ గుండె జబ్బులను ముందే గుర్తించి, ప్రాణాలను కాపాడుకోవడానికి ఇవి ఒక మంచి అవకాశం అన్నారు.కార్పొరేట్ స్థాయిలో లభించే ఖరీదైన వైద్య పరీక్షలు మరియు నిపుణులైన కార్డియాలజిస్టుల సలహాలు ఇలాంటి శిబిరాల్లో ఉచితంగా బీపీ, షుగర్, మరియు కొలెస్ట్రాల్ స్థాయిల నిర్ధారణ.ఈసీజీ మరియు అవసరాన్ని బట్టి 2డి ఎకో పరీక్షలు ఉచిత కన్సల్టేషన్ అందుతాయని ఆమె తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం: యూపీ సీఎం యోగిఆదిత్యనాథ్

## ఘజియాబాద్ హత్య ఘటనపై స్పందించిన సీఎం యోగి

## స్నేహం ముసుగులో నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరిక

## మోటార్‌సైకిల్ వివాదంలో సూర్య చౌహాన్ అనే యువకుడి హత్య

## నిందితులు, మృతుడు స్నేహితులని పోలీసుల వెల్లడి

స్నేహం లేదా మరే ఇతర వ్యక్తిగత సంబంధాల ముసుగులో జరిగే నేరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. ఘజియాబాద్‌లో ఇటీవల జరిగిన సూర్య చౌహాన్ హత్య ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు.ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఘజియాబాద్‌లో జరిగిన ఘటన సమాజానికి ఆందోళన కలిగించే విషయమని యోగి అన్నారు. స్నేహితుడిలా నటిస్తూ ఒక వ్యక్తి ప్రాణాలు తీయడం కేవలం నేరమే కాదు, అది పెద్ద ద్రోహమని అన్నారు. ఇలాంటి కేసుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. దోషులకు ఎలాంటి ఉపశమనం లభించదని ఆయన అన్నారు. తప్పుడు మార్గాల్లో వెళుతున్న పిల్లలను సక్రమమార్గంలో మళ్లించలేని తల్లిదండ్రులు పెద్ద తప్పు చేస్తున్నట్లే అన్నారు.

**ఏం జరిగింది?** బక్రీద్ రోజున సూర్య చౌహాన్ (19) హత్యకు గురైన విషయం తెలిసిందే. బైక్ నడిపే విషయంలో తగాదా తలెత్తడంతో స్నేహితులే అతడిని హత్య చేశారని పోలీసులు తెలిపారు. ఘజియాబాద్‌లోని ఖోడా ప్రాంతంలోని నవనీత్ విహార్ కాలనీలో ఈ దారుణం చోటుచేసుకుంది. మే 28న స్థానికంగా నివసించే సూర్య చౌహాన్‌పై కొందరు కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని మొదట స్థానిక ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం నోయిడాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సూర్య ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మోటార్‌సైకిల్ నడిపే విషయంలో మొదలైన చిన్న వివాదం పెద్దదిగా మారి, హింసాత్మక ఘర్షణకు దారితీసిందని, ఈ క్రమంలోనే సూర్య చౌహాన్‌పై కత్తితో దాడి చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అసద్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మిగిలిన వారిని పోలీసులు అంతకుముందే అరెస్టు చేశారు.



# నగరపాలక సంస్థకు 28వినతులు.

## ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 18 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా పిఎస్ 4 వెనుక వీధిలో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కొంకచెన్నయ్య గుంట లో నీటి కనెక్షన్లు ఇచ్చి, రోడ్లు వేయాలని, గోదా దేవి 80 అడుగుల మార్గంలో 9సెంట్లు పార్క్ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్ వద్ద ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న అనధికారిక షాపులు తొలగించాలని, కొరమేను గుంటలో మట్టి రోడ్డు గుంతలమయం అయినది బాగుచేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, చిన్న బజార్ వీధిలో పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్టు తొలగించాలని, పోస్టల్ కాలనీ లో ప్రజల అవసరార్థం బోర్ వేయించాలని, రెడ్డి అండ్ రెడ్డి కాలనిలో భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# లెబనాన్‌పై దాడుల ఎఫెక్ట్.. అమెరికాతో చర్చలకు ఇరాన్ బ్రేక్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడులను తీవ్రతరం చేయడంతో, అమెరికాతో జరుపుతున్న చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో ప్రాథమిక ఒప్పందం కోసం ఇరు దేశాల మధ్య మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న సందేశాల మార్పిడికి బ్రేక్ వేసింది. ఈ విషయాన్ని ఇరాన్‌కు చెందిన తస్నీమ్ వార్తా సంస్థ తన కథనంలో వెల్లడించింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ నేరాలు కొనసాగిస్తుండటమే తమ నిర్ణయానికి కారణమని ఇరాన్ స్పష్టం చేసింది. "కాల్పుల విరమణకు లెబనాన్‌పై దాడులు చేయకూడదన్నది కూడా ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ లెబనాన్‌తో సహా అన్ని అంశాల్లోనూ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. అందుకే మధ్యవర్తిత్వం ద్వారా జరుగుతున్న చర్చలను, సందేశాల మార్పిడిని ఇరాన్ చర్చల బృందం నిలిపివేస్తుంది" అని తస్నీమ్ నివేదిక పేర్కొంది.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీసులకు పతకాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఉత్తమ సేవలు అందించిన 632 మంది పోలీసులు, అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. ఈ మేరకు ఈరోజు వారి పేర్లను ప్రకటించింది. విశిష్ఠ, అత్యుత్తమ మరియు ఉత్తమ సేవలకు గుర్తింపుగా, పోలీస్, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక బ్యూరో, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక సేవల విభాగాలకు చెందిన సిబ్బందిని వివిధ పతకాలకు ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్ ప్రతాప్‌కు సీఎం సర్వోన్నత పోలీసు పతకం దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు తెలంగాణ పోలీస్ శౌర్య పతకాలను ప్రకటించారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ సంపత్, గ్రేహౌండ్స్‌లోని మరో ఏడుగురిని శౌర్య పతకాలు వరించాయి. 16 మందికి మహోన్నత సేవా పతకాలు, 94 మందికి ఉత్తమ సేవా పతకాలు, 50 మంది కఠిన సేవా పతకాలు, మరో 461 మంది సేవా పతకాలు అందుకోనున్నారు.

# తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రైవేటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఆ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాలేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్‌ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ÷ైటర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్‌ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్‌గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు. గడా 380, హెచ్‌వై-2 సిల్క్‌వార్మ్‌ను ఇరాన్ ఇక్కడ సిద్ధంగా ఉంచింది. ఇక బాలిస్టిక్ క్షిపణుల్లో 800 కిలోమీటర్ల రేంజ్ ఉన్న ఖియామ్-1, ఖైబర్ షెకన్, ఘద్ర, ఎమాద్ మిసైల్స్‌ను భద్రపర్చింది. వీటితోపాటు వేగంగా దాడి చేసే స్పీడ్‌బోట్స్, తీరప్రాంత క్షిపణి బ్యాటరీలు కూడా ఉన్నాయి.

# కొనసాగుతున్న ఎండల తీవ్రత

రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రుతపవనాలు జాడ ఇంకాలేదు. ఈ క్రమంలో అనేక జిల్లాల్లో ఎండల తీవ్రత పెరిగింది. నిరుటితో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. 22 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 45.4 డిగ్రీలు నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి ప్రతాపంతో నిప్పుల కుంపటిగా ఉన్న రాష్ట్రం ఒక్కసారిగా వాతావరణం సాయంత్రం మారింది. ఆదిలాబాద్ జిల్లా రైతులు మార్కెట్ యార్డులో పోసిన జొన్నలు తడిసి ముద్దయ్యాయి. మంచిర్యాల జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు పదిరోజుల్లో ప్రవేశించనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రుతుపవనాలు జూన్ 10 నుంచి 12 తేదీల మధ్య రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నది. వచ్చే నాలుగైదు రోజుల్లో కేరళతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాలు రుతుపవనాల ప్రవేశానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వెల్లడించింది. వచ్చే నాలుగు రోజులు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు.

# ముందు వర్షాభావ పరిస్థితులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్న మంత్రి

వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ముందుగానే నాట్లు వేసుకొని పంటలను రక్షించుకోవాలని రైతులకు మంత్రి కందుల దుర్గేశ్ సూచించారు. ముందస్తు నీటి విడుదలతో త్వరగా పంట చేతికి వస్తోందని, దీంతో నష్టాల బారి నుంచి రైతు గట్టెక్కవచ్చాన్నారు. నీటిని పొదుపుగా వాడుకుని పంటలను కాపాడుకోవాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజ్ నుంచి ఖరీఫ్ సీజన్ సాగునీటిని విడుదల చేసినందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. రైతుల సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే గోదావరి డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతులకు మరో రూ.13 కోట్లు విడుదల చేసి, సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వెల్లడించారు. రైతు బాగుంటే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందనే సిద్దాంతంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. బ్యారేజ్ మరమ్మతులు, కాలువల పునరుద్ధరణ పనులు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమన్నారు. కాటన్ బ్యారేజ్‌లో 117 గేట్లను కొత్తవిగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తగ్గించి రైతులకు మేలు చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఇదిలావుంటే దుక్కి దున్నడం నుంచి పంట విక్రయం వరకు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుతున్న అన్నదాతలకు ఆదాయం అంతంతమాత్రంగానే వస్తోంది. సాగులో తెగుళ్లు, వడగళ్ల వానలు నష్టం మిగల్చగా వరి కోతలతో రైతులకు ఆర్థిక మోత పడుతోంది. ధాన్యాన్ని కల్లాల కు, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, ఇళ్లలోకి తరలించడానికి రవాణా ఛార్జీలు సైతం తడిసి మోపెడవుతున్నాయి. ఇంధనం ధరల హెచ్చు తగ్గులను సాకుగా చూపుతూ యంత్రాలు, ట్రాక్టర్ల యజమానులు అద్దె ధరలను పెంచేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. రబీలో ఎకరానికి పెట్టుబడిగా రూ.40 నుంచి రూ.45 వేలు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారు.

# ముగిసిన ఐపిఎల్2026 సంబరం

### వరుసగా రెండోసారి కప్ప ఆరయల్స్ వశం
### కొత్త క్రికెటర్ల ప్రతిభను వెలికితెచ్చిన ఐపిఎల్

దాదాపు రెండునెలల పాటు సాగిన ఐపిఎల్ 2026 సంబరం ముగిసింది. ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా యువ క్రికెటర్లు ఎంతోమంది తమ సత్తా చాటారు. వైభవ్ సూర్యవంశీ లాంటి వారు భవిష్యత్ ఇంటియా టీమ్‌కు తురుపుముక్కలా కనిపించినట్లే. దాదాపు రెండున్నర నెలల పాటు అభిమానులు సమ్మర్ ఎంజయ్ చేశారు. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఐపీఎల్ ఫైల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. వరుసగా రెండో సారి ఐపీఎల్ ట్రోఫీ సాధించింది. గుజరాత్ టైటాన్స్ నిర్దేశిరచిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో గుజరాత్ టైటాన్స్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించిన ఆర్సీబీ వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2026 ఫైల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దాంతోపాటు ట్రోఫీని ఈసారి కూడా అభిమానులకే అంకితం చేస్తున్నట్లు వెల్లడించాడు.'కోహ్లీ గురించి చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. కెరీర్‌లో అతడు సాధించలేనిది అంటూ ఏమీ లేదు. విరాట్ ఎంత గొప్ప ఆటగాడో కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. మైదానంలోనే కాదు.. బయట కూడా అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. జట్టులోని ప్రతి ఆటగాడితో మాట్లాడుతుంటాడు. క్రికెట్‌కు సంబంధించిన విషయాలే కాకుండా జీవితానికి ఉపయోగపడే అంశాలపై కూడా సూచనలు ఇస్తుంటాడు. నేను ఎప్పుడూ విరాట్‌ను గమనిస్తూ ఉంటాను. నెట్స్‌లో అతడు చూపించే ఉత్సాహం, మ్యాచ్‌లో కనిపించే ఎనర్జీ ఒకేలా ఉంటాయి. అదే కోహ్లీ ప్రత్యేకత' అని పాటీదార్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో విరాట్ 675 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, ఐదు

హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరుసగా రెండో కప్పును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. ÷ైనల్ కోసం ఇక్కడికి వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడును ప్రదర్శించాం. జట్టులోని ప్రతి బౌలర్‌ను నేను మెన్షన్ చేయాలి. కెప్టెన్‌గా ఇక్కడ నా ప్రయాణం అద్భుతం. గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది.

కానీ ఈసారి అంచనాలు ఉన్నప్పటికీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం. తొలి మ్యాచ్ నుంచే దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. మేం ఎక్కడికి వెళ్లినా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం ఏం చేసినా తక్కువే. ఈ సలానూ కప్ నమ్‌దు.. ఈ సారి కూడా ట్రోఫీని అభిమానులకే అంకితం చేస్తున్నా' అని పాటీదార్ వెల్లడించాడు. ఇదిలావుంటే వరుసగా రెండో టైటిల్ సాధించిన ఆర్సీబీ జట్టుకు, ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి కర్నాటక కాబోయే సిఎం శివకుమార్ అభినందనలు తెలిపారు. జట్టు అద్భుత ప్రదర్శనతో మరోసారి ఛాంపియన్‌గా నిలవడం కర్ణాటక ప్రజలకు గర్వకారణమని ప్రశంసించారు. విరాట్ కోహ్లీ వేగవంతమైన అర్ధశతకంతో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును గెలిపించాడు. అయితే ఐపీఎల్ ÷ైనల్ వేదికపై కర్ణాటక కాబోయే శివకుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఆర్సీబీ ఫ్యాన్స్‌కు అన్యాయం జరిగిందని అన్నారు. ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సింది. కొన్ని కారణాల వల్ల మ్యాచ్‌ను మరో వేదికలో నిర్వహించారు. ఆర్సీబీ అభిమానులకు అన్యాయం జరిగింది. దీనిపై ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు' అని శివకుమార్ పేర్కొన్నారు.

# డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అక్రమాల్లేవు.. అంతా పారదర్శకమే:

**స్పష్టం చేసిన ఏపీ ప్రభుత్వం**

**మెగా డీఎస్సీ 2025 క్రీడా కోటా ఎంపికల్లో అక్రమాల ఆరోపణలను ఖండించిన ఏపీ ప్రభుత్వం**

**ఎంపికలన్నీ పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరిగాయని స్పష్టీకరణ**

**మొత్తం 16,347 పోస్టుల్లో 3 శాతం కోటా కింద 431 పోస్టులు క్రీడాకారులకు కేటాయింపు**

**స్పోర్ట్స్ కోటాపై వచ్చిన 192 ఫిర్యాదులనూ పరిష్కరించామని ప్రభుత్వ వెల్లడి**

**ఈ అంశంపై హైకోర్టులో 69 కేసులు దాఖలు కాగా, ఇప్పటికే 3 కేసుల కొట్టివేత**

రాష్ట్రంలో నిర్వహించిన మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల ప్రక్రియపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఈ నియామక ప్రక్రియ గతంలో ఎన్నడూ లేనంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి అవకతవకలకు తావులేకుండా జరిగిందని క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**కొత్త క్రీడా విధానం, పెరిగిన రిజర్వేషన్లు**

రాష్ట్ర విభజన తర్వాత 2017లో తొలిసారిగా క్రీడా విధానాన్ని తీసుకొచ్చామని, అది 2022 వరకు అమల్లో ఉందని అజయ్ జైన్ తెలిపారు. ఆ తర్వాత రెండేళ్లు పాలసీ లేకపోవడంతో, కొత్త ప్రభుత్వం డిసెంబర్ 2024లో జీవో 18 ద్వారా నూతన క్రీడా విధానాన్ని అమల్లోకి తెచ్చిందని వివరించారు. ఈ విధానంలో క్రీడలను ప్రోత్సహించడం, పారా-స్పోర్ట్స్ అథ్లెట్లకు గుర్తింపు, మహిళలు, వెటరన్లకు ప్రాధాన్యత వంటి అంశాలు చేర్చామన్నారు. ముఖ్యంగా, ఉద్యోగాల్లో క్రీడాకారులకు ఉన్న 2 శాతం రిజర్వేషన్‌ను 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్‌గా పెంచినట్లు గుర్తుచేశారు. ఈ రిజర్వేషన్లు కేవలం ఉద్యోగాలకే కాకుండా, ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలకు కూడా వర్తిస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పర్సనల్, పబ్లిక్ రిలేషన్స్ అండ్ పెన్షన్స్ మంత్రిత్వ శాఖ 2024 మార్చి 4న జారీ చేసిన మెమోరాండం ఆధారంగా 65 క్రీడాంశాలను గుర్తించి, వాటిని కేటగిరీ 'ఏ', 'బీ'లుగా విభజించినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో 96 ప్రాధాన్యతాంశాలను నిర్దేశించామని, ఒలింపిక్స్‌లో పతకం సాధించిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని, ఆ తర్వాత ఏషియన్ గేమ్స్, వరల్డ్ కప్, కామన్వెల్త్, జాతీయ క్రీడల నుంచి రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ వరకు ప్రాధాన్యతలు ఉంటాయని వివరించారు.

**తొలిసారిగా పూర్తి ఆన్‌లైన్ ప్రక్రియ**

డీఎస్సీలో భాగంగా మొత్తం 16,347 పోస్టులకు నోటిఫికేషన్ రాగా, 3 శాతం కోటా కింద 431 పోస్టులు క్రీడాకారులకు కేటాయించినట్లు అజయ్ జైన్ తెలిపారు. ఈ ప్రక్రియను తొలిసారిగా పూర్తి పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలో నిర్వహించామన్నారు. గతంలో మాన్యువల్‌గా జరిగిన ప్రక్రియలకు భిన్నంగా, ఈసారి అభ్యర్థులు అధికారులను నేరుగా కలిసే అవకాశం లేకుండా చేశామన్నారు. ఏపీసీఎఫ్ఎస్ఎస్ రూపొందించిన సురక్షిత సాఫ్ట్‌వేర్ ద్వారానే దరఖాస్తులు స్వీకరించామని, మొత్తం 3,600 మంది అభ్యర్థుల నుంచి 5,326 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డీఎస్సీ నిర్దేశించిన కనీస విద్యార్హతలు ఉన్న క్రీడాకారులను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామని, అర్హతల్లో ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఆసక్తికరంగా, 421 పోస్టులకు గానూ 382 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయని, అర్హులైన అభ్యర్థులు లేకపోవడంతో 39 పోస్టులు మిగిలిపోయాయని వెల్లడించారు.

**బహుళస్థాయిలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్**

ఈ నియామకాల్లో కీలకమైన సర్టిఫికెట్ల జారీలో ప్రభుత్వానికి గానీ, శాప్‌కు గానీ ఎలాంటి పాత్ర లేదని అజయ్ జైన్ తేల్చిచెప్పారు. 2011 నుంచి అమల్లో ఉన్న జాతీయ క్రీడా అభివృద్ధి కోడ్ (చీూణజ) మార్గదర్శకాల ప్రకారం, సంబంధిత క్రీడా సమాఖ్యలు, అసోసియేషన్లు, విశ్వవిద్యాలయాలు మాత్రమే సర్టిఫికెట్లను జారీ చేస్తాయని అన్నారు. శాప్ బాధ్యత కేవలం వాటిని వెరిఫై చేయడం వరకే పరిమితమని స్పష్టం చేశారు.

# మారుతున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రం... విశాఖ సహా ఈ 8 నగరాలపైనే అందరి దృష్టి!

**రియల్ ఎస్టేట్ పెట్టుబడులు మెట్రోల నుంచి టైర్-XX నగరాలకు మళ్లుతున్నాయి**

**మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు ఈ నగరాల పురోగతికి కారణం**

**తక్కువ ధరల్లో ఆస్తులు, అధిక రాబడికి ఆస్కారం ఉండటంతో పెరుగుతున్న ఆసక్తి**

**విశాఖపట్నం సహా దేశంలోని 8 నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కేంద్రాలుగా మార్పు**



భారత రియల్ ఎస్టేట్ రంగంలో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు పెట్టుబడిదారులకు స్వర్గధామాలుగా ఉన్న ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల నుంచి దృష్టి నెమ్మదిగా టైర్-×× నగరాల వైపు మళు ్లతోంది. మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పెరుగుతున్న ఉపాధి అవకాశాలతో ఈ నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కొత్త చోదక శక్తులుగా మారుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ నగరాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా భవిష్యత్తులో మంచి మూలధన వృద్ధి, అద్దె రూపంలో అధిక రాబడి పొందేందుకు అపారమైన అవకాశాలున్నాయి.

టైర్-×× నగరాల వైపే ఎందుకు?

దేశవ్యాప్తంగా టైర్-×× నగరాల్లో కనిపిస్తున్న రియల్ ఎస్టేట్ బూమ్‌కు అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీస్ మిషన్, అమృత్ వంటి పథకాల కింద ఈ నగరాల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయి. కొత్త మెట్రో లైన్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, విమానాశ్రయాల నిర్మాణం వాటి రూపురేఖలను మార్చేస్తున్నాయి. పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడం, ప్రజల జీవనశైలిలో మార్పులు రావడం కూడా గిరాకీని పెంచుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా, మెట్రో నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆస్తుల ధరలు అందుబాటులో ఉండటం పెట్టుబడిదారులను ఎక్కువగా ఆకర్షిస్తోంది. నివాస గృహాలతో పాటు వాణిజ్య సముదాయాలకు కూడా డిమాండ్ ఊపందుకుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com